## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వారా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:192 | గురువారం ఫిబ్రవరి 5, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం



2లో

## అణ్వాయుధాలు.. 'న్యూ స్టార్ట్'కు ది ఎండ్..!

- ఒప్పందం ముగిస్తే అణ్వాయుధ నిల్వలపై ఉన్న పరిమితులు తొలగిపోతాయి
- దీంతో అణ్వాయుధ పోటీ మొదలయ్యే ప్రమాదం ఉందనే ఆందోళనలు
- ఒప్పందాన్ని మరో ఏడాది పొడిగిస్తే తాము ఒప్పుకుంటామని పుతిన్ ప్రకటించారు
- కానీ అమెరికా (ట్రంప్ యంత్రాంగం) నుంచి స్పష్టమైన ప్రకటన లేదు



2లో

## ఇండిగో షెడ్యూల్‌లో సర్దుబాటు.. ఆ మార్గాల్లో సర్వీసుల తగ్గింపు!



2లో

# ఏప్రిల్ తర్వాత పేదలకు లక్షలాది ఇళ్లు: సీఎం రేవంత్‌రెడ్డి

- మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ప్రజలు తీర్పు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- ప్రస్తుతం 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ
- వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుందని సీఎం వ్యాఖ్య
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదని ధీమా
- బీఆర్ఎస్ అభ్యర్థులకూ ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
- సంక్షేమ పథకాల అమలులో వివక్ష లేదని స్పష్టం



గూడూరు: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. "రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి.

వివరాలు 2 లో..

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2లో

## వ్యవసాయ, అనుబంధ శాఖల అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించండి

- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో మంత్రి అచ్చెన్నాయుడు భేటీ
- రైతన్నలకు అండగా నిలిచేలా బడ్జెట్ కూర్పుపై సుదీర్ఘ చర్చ
- పాడి పరిశ్రమను ప్రోత్సహించేలా నిధుల కేటాయింపుపై విజ్ఞప్తి
- రైతుల ఆదాయం పెంపు, ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యత
- బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయిస్తామని ఆర్థిక మంత్రి హామీ



2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, ముందస్తుగా బడ్జెట్ కూర్పుపై రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైతన్నలకు బలమైన అండగా నిలిచేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అభివృద్ధికి, అలాగే రాష్ట్రంలో పాడి పరిశ్రమను మరింత ప్రోత్సహించే దిశగా వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపులపై సుదీర్ఘంగా చర్చించారు. రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ ఉత్పాదకత వృద్ధి, ఆధునిక సాంకేతికత అమలు, పశుసంవర్ధక రంగ విస్తరణ వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు.

వివరాలు 2 లో..

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పవన్

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం చేయనున్నారు. ఈ నెల 7, 8వ తేదీల్లో ప్రచారం చేసేందుకు రానున్నారు. ఈ మేరకు జనసేన కేంద్ర కార్యాలయం వెల్లడించింది. భాజపా, జనసేన అభ్యర్థుల తరఫున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ తెలిపింది. పవన్ ఎన్నికల ప్రచార షెడ్యూల్, రూట్ మ్యాప్‌ను త్వరలో ప్రకటిస్తామని పేర్కొంది.



## మోడీ సర్కార్ తెచ్చిన కొత్త చట్టం పేదల పొట్ట కొట్టడమే

- సత్యసాయి జిల్లాలో మూడో రోజు మన్రేగా పరిరక్షణ యాత్ర
- రాఘవంపల్లిలో కూలీలతో కలిసి పనులు చేసిన షర్మిల రెడ్డి
- ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది
- కొత్త చట్టంతో మళ్ళీ వలసలు, ఆకలి చావులు పెరుగుతాయి
- రాష్ట్రంలో 50 లక్షల జాబ్ కార్డుల తొలగింపు దుర్మార్గం



సత్యసాయి జిల్లాలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి చేపట్టిన మన్రేగా పరిరక్షణ యాత్ర మూడో రోజుకు చేరింది. ధర్మవరం నియోజకవర్గం రాఘవంపల్లి వద్ద ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న ఆమె కూలీలతో కలిసి పలుగు, పార పట్టారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో కరువు పని పథకం మొదలైందని, కాంగ్రెస్ పదేళ్ల పాలనలో ఈ పథకం అద్భుతంగా నడిచిందని తెలిపారు.

వివరాలు 2 లో..

## సిట్ విచారణ పేరుతో డైవర్షన్ గేమ్: కేటీఆర్

- సిట్ విచారణ పేరుతో డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు అని కేటీఆర్ విమర్శ
- ఫోన్ ట్యాపింగ్ కేసులో వరుస విచారణలు అనుమానాలకు దారి తీశాయని వ్యాఖ్య
- ఆరా తీస్తే సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం బయటపడిందని ఆరోపణ
- తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు
- రేవంత్‌రెడ్డి బినామీ కంపెనీకి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చిందని ఆరోపణ



హైదరాబాద్: సిట్ విచారణ పేరుతో డైవర్షన్ గేమ్ ఆడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వరుసగా విచారణ చేస్తుంటే అనుమానం వచ్చిందని తెలిపారు. ఆరా తీస్తే సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం బయటపడిందన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "రేవంత్‌రెడ్డి బినామీ కంపెనీకి సుప్రీంకోర్టు ఇటీవల నోటీసులు ఇచ్చింది. దివాలా తీసిన ఇన్‌ఫ్రా సంస్థకు రూ.6 వేల కోట్ల టెండర్లు ఇచ్చారు. గతంలో రేవంత్‌పై ఐటీ సోదాలు జరిగాయి. ఇన్‌ఫ్రా కంపెనీలో సీఎం పెట్టుబడులు ఉన్నాయి. 2023లోనే కేఎల్ఎస్ఆర్ సంస్థ దివాలా తీసింది. ఈ కంపెనీకి ఎందుకు టెండర్లు ఇచ్చారని సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ బినామీ వ్యవహారం బయటకు రాకుండా చేయాలనే సిట్ విచారణతో డ్రామా ఆడుతున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

### రూ.6 వేల కోట్ల టెండర్లు ఇచ్చారని విమర్శ

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్ చిట్

- పార్టీ మారిన దాఖలాలు లేవన్న స్పీకర్
- స్పీకర్ తీర్పును స్వాగతించిన సంజయ్
- తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నాని వెల్లడి



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చారు. సంజయ్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, ఆయన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే పరిగణిస్తున్నామని స్పీకర్ తీర్పు ఇచ్చారు. దీనికి సంబంధించిన గెజిట్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. సంజయ్‌పై అనర్హత కోరుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇక, పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. సంజయ్ సహా ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్ల విచారణను ఫిబ్రవరి 19కి వాయిదా వేశారు. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యేకు కూడా క్లిన్ చిట్ ఇచ్చేశారు స్పీకర్.

వివరాలు 2 లో..

## బడ్జెట్‌లో లోపాలు చెప్పగలరా: రాహుల్‌గాంధీకి నిర్మలా సీతారామన్ సవాల్



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సవాల్ విసిరారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సీతారామన్ మాట్లాడుతూ.. ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎటువంటి ఆధారం లేదని అన్నారు. బడ్జెట్‌లో లోపాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలను నిరూపించే అంశాలను కాంగ్రెస్ నేత తన ముందు నిలబడి చెప్పగలరా?అని సవాల్ చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు తగిన ఆధారాలు చూపించాలన్నారు. తమ ప్రభుత్వం యువత నైపుణ్యం, వ్యవస్థాపకత, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై బడ్జెట్ (ఖఅఱశీఅ దీబఎస్త్రవ్)లో ప్రధానంగా దృష్టి సారించిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశంలో అభివృద్ధి చెందుతున్న కార్మిక మార్కెట్ అవసరాలను తీర్చడానికి వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, యువతకు ఉపాధి శిక్షణ కేంద్రాలు వంటి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రభుత్వం భయపడుతోంది: నరవణె పుస్తకంపై ప్రియాంక గాంధీ

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని.. దేశం ఎదుర్కొంటున్న నిజమైన సంక్షోభాలపై దృష్టి సారించలేకపోయిందని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు లేవని, తయారీ రంగం పతనమవుతోందని ఆరోపించారు. పెట్టుబడిదారులు పెట్టుబడులను ఉపసంహరించు కుంటున్నారన్నారు. రైతుల ఇబ్బందులు, ప్రపంచ దేశాల నుంచి తగులుతున్న ఎదురు దెబ్బలు వంటి అంశాలను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

## 'స్వయం' బ్రాండ్‌తో డ్వాక్రా మహిళల ఉత్పత్తులు.. పేరు ఖరారు చేసిన సీఎం చంద్రబాబు



అమరావతి: డ్వాక్రా ఉత్పత్తుల బ్రాండింగ్ కోసం 'స్వయం' అనే పేరును ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఖరారు చేశారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించే అంశంపై సచివాలయంలో సీఎం సమీక్షించారు. ఇందులో భాగంగా అధికారులు ప్రతిపాదించిన వివిధ పేర్లు.. లోగోలను సీఎం పరిశీలించారు. లోగో ఖరారుపై డ్వాక్రా సంఘాల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. మెజార్టీ అభిప్రాయం మేరకు లోగో ఖరారు ఖరారు చేయాలని తెలిపారు. డ్వాక్రా మహిళలు అద్భుతమైన ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, వారికి మంచి మార్కెటింగ్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం అన్నారు. స్థానికంగా ఉండే మార్కెట్లే కాకుండా.. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను కూడా ఆకర్షించేలా.. మహిళా ఉత్పత్తులకు డిమాండ్ పెరగాలంటే అదే స్థాయిలో బ్రాండింగ్ ఆకర్షణీయంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. బ్రాండ్ పేరు, లోగోతో కాన్సెప్ట్ అందరికీ అర్థమయ్యేలా ఉండాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఉత్పత్తులను తెస్తున్నారు కాబట్టి.. 'స్వయం' అనే పేరు బాగుంటుందని తెలిపారు. ఈ తరహాలో లోగో డిజైన్ కూడా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బూతు చరిత్ర ఉన్న అంబటికి జగన్ సర్టిఫికెట్: మన్నవ మోహన కృష్ణ




గుంటూరు: జగన్ పరామర్శకు రావాలంటే బెట్టింగ్ కింగ్‌పిన్ అయినా అయి ఉండాలి.. లేదంటే గంజాయి స్మగ్లర్, బూతు చరిత్ర ఉన్న వారైనా అయి ఉండాలని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఎద్దేవా చేశారు. బూతు చరిత్ర ఉన్న అంబటి రాంబాబు సంస్కారవంతుడని.. జగన్ సర్టిఫికెట్ ఇవ్వడం అతనిలోని జంగిల్ రాజ్ మనస్తత్వాన్ని మరోసారి బయటపెట్టుకున్నట్లు అయిందని విమర్శించారు. తప్పు చేసిన వాళ్లను మందలించాల్సిందిపోయి.. శభాష్ అని కితాబిస్తూ పరామర్శ పేరుతో అలజడులు సృష్టించడం జగన్‌రెడ్డికి పరిపాటిగా మారిందన్నారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మాట్లాడారు. సీఎం చంద్రబాబును తీవ్ర పదజాలంతో దూషించి అరెస్టయిన అంబటి రాంబాబు కుటుంబసభ్యులను పరామర్శించేందుకు గుంటూరు వచ్చిన జగన్.. మరోసారి తన మార్క్ అబద్ధాలను వండి వార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులిచ్చి జనాన్ని పోగేసి నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. తన ఉనికి కోసం కులాల మధ్య చిచ్చు పెట్టడం, ఆయా సామాజిక వర్గాలను రెచ్చగొట్టడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని దుయ్యబట్టారు. జగన్.. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి చేయించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మహిళలను దూషించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని మన్నవ మోహనకృష్ణ హెచ్చరించారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి విషయాన్ని సైడ్ ట్రాక్ పట్టించడానికి జగన్ పరామర్శ డ్రామా అని విమర్శించారు.

## ఏప్రిల్ తర్వాత పేదలకు లక్షలాది ఇళ్లు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అద్దుకోలేరు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావత్ చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్‌ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారు" అని సీఎం విమర్శించారు.

## మోడీ సర్కార్ తెచ్చిన కొత్త చట్టం పేదల పొట్ట కొట్టడమే

మొదటిపేజీ తరువాయి

మోడీ అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీని బ్రష్టు పట్టించి, పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా కేటాయించిన 86 వేల కోట్లు బీజేపీ కాంట్రాక్టర్ల జేబుల్లో పెట్టేందుకు 'విబి గ్రామ్ జీ' అనే పనికిమాలిన చట్టాన్ని తెచ్చారని మండిపడ్డారు. ఈ చట్టం వల్ల రాష్ట్రాలపై 40 శాతం భారం పడుతుందని, నిధులు ఇవ్వకపోతే పథకం ఆగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో 7 గంటల పని ఉంటే, కొత్త చట్టంలో 12 గంటలు పని చేయాలనడం పచ్చి మోసమని దుయ్యబట్టారు. 100 రోజులే పని కల్పించలేని వారు, 125 రోజులు ఇస్తామనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో దాదాపు 50 లక్షల జాబ్ కార్డులు తొలగించారని, ఇది పేదల పొట్ట కొట్టడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన గ్రామంలో ఏ పని కావాలో కేంద్రం నిర్ణయించడం కాంట్రాక్టర్లను బతికించడానికేనని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు పేదలందరూ కాంగ్రెస్ చేసే పోరాటంలో భాగం కావాలని పిలుపునిచ్చారు.

## వ్యవసాయ, అనుబంధ శాఖల అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించండి

మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా వ్యవసాయ, అనుబంధ శాఖల పరిధిలో ముఖ్యమైన కార్యాలయ భవనాలు, మౌలిక వసతుల నిర్మాణం, కొనసాగుతున్న ప్రతిపాదిత ప్రాజెక్టుల అమలుకు అదనపు నిధులు అవసరమని వివరించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ, అనుబంధ శాఖల కోసం అదనపు బడ్జెట్ కేటాయింపులు చేయాలని అచ్చెన్నాయుడు కోరారు. ఈ విజ్ఞప్తిపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందిస్తూ, రైతు సంక్షేమం, వ్యవసాయ, పశుసంవర్ధక రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే బడ్జెట్‌లో ఈ రంగాలకు తగిన నిధులు కేటాయించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి

తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం భట్టి కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీ కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. వచ్చే నెల మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి కేంద్రంగా హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్స్‌కు, రైతులు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారీగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అణ్వాయుధాలు.. 'న్యూ స్టార్ట్'కు ది ఎండ్..!

మొదటిపేజీ తరువాయి

అమెరికా-రష్యా అణ్వాయుధ నియంత్రణ ఒప్పందం ఫిబ్రవరి 5తో ముగియనుంది. దీంతో అణ్వాయుధ నిల్వలపై ఉన్న పరిమితులు తొలగిపోనున్నాయి. ఈ ఒప్పందం ముగింపు అనేది అణ్వాయుధ పోటీకి దారితీయొచ్చనే భయాలు మొదలవుతున్నాయి. అయితే, అమెరికా ఈ ఒప్పందాన్ని కొనసాగించేందుకు ముందుకొస్తే.. తాము కూడా మరో ఏడాది పాటు దీనికి కట్టుబడి ఉంటామని రష్యా అధ్యక్షుడు ఇటీవల ప్రకటించారు. కానీ, ట్రంప్ యంత్రాంగం నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. దీనిపై సరైన సమయంలో అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ వర్గాలు ప్రకటించాయి.

నాటి ఒప్పందం..

అణ్వాయుధ నిల్వలకు సంబంధించి 1972లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, సోవియట్ నేత బ్రెజ్నేవ్ మధ్య తొలిసారి ఒప్పందం జరిగింది. అయితే, 2001లో అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ సమయంలో అమెరికా బయటకు వచ్చింది. మళ్లీ 2010లో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, రష్యా అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదెవ్ మధ్య 'న్యూ స్టార్ట్' పేరుతో ఒప్పందం (టీవష్ ూశాం ుతీవఅ్వ) కుదిరింది. దీని ప్రకారం.. ఇరుదేశాలూ 700 కన్నా ఎక్కువ క్షిపణులు, యుద్ధవిమానాలపై 1550 కన్నా ఎక్కువ అణ్వస్త్రాలను వినియోగానికి సిద్ధంగా ఉంచకూడదు. ఒకరి అణు కేంద్రాలను మరొకరు తనిఖీ చేసుకోవచ్చు. అయితే, ఇది 2021లోనే ముగియాల్సి ఉన్నప్పటికీ.. ఐదేళ్లపాటు పొడిగించారు.

విఫలమైతే విస్తరణే..!

తాజాగా అది ఫిబ్రవరి 5తో ముగియనుంది. 35 ఏళ్లలో తొలిసారి ఇలాంటి పరిస్థితి రావడంతో అణ్వాయుధాల సంఖ్యను పెంచుకునే అవకాశం లభిస్తుందనే ఆందోళన మొదలైంది. ఈ పరిస్థితి రష్యా, అమెరికా మధ్య అణ్వాయుధ పోటీకి దారితీయడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, 'అణు' ఘర్షణల ముప్పును పెంచుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఒప్పందం కొనసాగింపుపై ఇరుపక్షాలు అంగీకరించడంలో విఫలమైతే.. అణ్వాయుధ విస్తరణ భారీగా పెరిగే అవకాశం ఉందని అమెరికాలోని ఆయుధ నియంత్రణ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దారిల్ కింబాల్ పేర్కొన్నారు. అమెరికా అణు నిల్వలపై పరిమితులు లేకుంటే ప్రమాదకరమైన ప్రపంచమే అవుతుందని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఇటీవల హెచ్చరించారు. తమ జాతీయ ప్రయోజనాలను రక్షించుకునేందుకు అన్ని మార్గాలను (అణ్వాయుధాలను ఉద్దేశిస్తూ) ఉపయోగించడానికి రష్యా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలుపెట్టినప్పటి నుంచి చెబుతున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఓ ఆర్డర్‌పై 2024లో ఆయన సంతకం కూడా చేశారు. అయితే, న్యూస్టార్ట్ ఒప్పందం పరిమితులపై ఇరు పక్షాలు చర్చించేందుకు అనుగుణంగా దీనిని మరో ఏడాది పొడిగించేందుకు సిద్ధంగా ఉన్నామని పుతిన్ ప్రకటించినప్పటికీ అమెరికా నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు.

## ఇండిగో షెడ్యూల్‌లో సర్దుబాటు.. ఆ మార్గాల్లో సర్వీసుల తగ్గింపు!

మొదటిపేజీ తరువాయి

కార్యాచరణ సమస్యల కారణంగా దూరప్రాంతాలకు వెళ్లే తమ విమానాల షెడ్యూల్‌లో సర్దుబాటు చేయనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ ప్రకటించింది. ఈ నెల 17వ తేదీనుంచి తదుపరి నోటీసులు జారీ చేసేవరకు డెన్మార్క్ రాజధాని కోపెన్‌హేగన్‌కు విమాన సర్వీసులు నిలిపివేయనున్నట్లు వెల్లడించింది. అదేవిధంగా ఈ నెల 7 నుంచి ఢిల్లీ- మాంచెస్టర్, 9 నుంచి ఢిల్లీ- లండన్ హీత్రూ మార్గాల్లో సర్వీసులను తగ్గించనున్నట్లు పేర్కొంది."భౌగోళిక రాజకీయ పరిస్థితుల వల్ల గగనతలంలో ఆంక్షలు నిరంతరం మారుతున్నాయి. భారత్‌తోపాటు విదేశాల్లోని విమానాశ్రయాల్లో రద్దీ నెలకొంటోంది. దీంతో విమాన ప్రయాణ సమయం భారీగా పెరుగుతోంది. ఫలితంగా సంస్థకు చెందిన వైడ్ బాడీ విమానాల (787-9) షెడ్యూల్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. దీంతో దూరప్రాంత విమానాల షెడ్యూల్‌లో సర్దుబాటు నిర్ణయం తీసుకున్నాం. వాస్తవానికి ఈ ఏడాది వేసవి షెడ్యూల్‌లో ఈ చర్యలు చేపట్టాలని భావించాం. కానీ, మిగతా దూరప్రాంత విమానాల కార్యకలాపాలు సాఫీగా, స్థిరంగా నడిచేలా చూసేందుకు ముందుగానే అమలు చేస్తున్నాం. ప్రయాణికులకు కలిగే అసౌకర్యాన్ని నివారించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నాం" అని ఇండిగో ఓ ప్రకటనలో తెలిపింది.

గతేడాది డిసెంబరు తొలివారంలో వేల సంఖ్యలో ఇండిగో సర్వీసులు రద్దయిన విషయం తెలిసిందే. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలోనే చర్యలు చేపట్టిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఐఎౌుA).. ఇండిగో వింటర్ షెడ్యూల్‌లో 10 శాతం కోత విధించింది. ఇటీవల రూ.22 కోట్ల జరిమానా విధించడంతో పాటు రూ.50 కోట్లు బ్యాంక్ గ్యారంటీ చెల్లించాలని ఆదేశించింది.

## జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

మొదటిపేజీ తరువాయి

జమ్మూకశ్మీర్ లో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వారు జైషే మహ్మద్‌కు చెందినవారుగా గుర్తించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జైషేకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులకు సంబంధించి నిఘా సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు, సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. అనంతరం మిలిటెంట్లు పారిపోయారు. ఉదంపూర్ ప్రాంతంలోని గుహల్లో వారు ఉన్నట్లు సమాచారం అందడంతో మళ్లీ గాలింపు చేపట్టారు. గుహలో ఉన్న వారిపై కాల్పులు జరపడంతో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు.. వారిలో ఒకరు పాక్ జాతీయుడు కాగా మరొకరు స్థానిక వ్యక్తి అని పేర్కొన్నారు. వారి నుంచి ఎం4 కార్బైన్ రైఫిల్స్, ఏకే-47 రైఫిల్స్, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్ చిట్

మొదటిపేజీ తరువాయి

స్పీకర్ ఇచ్చిన తీర్పుపై జగిత్యాల ఎమ్మెల్యే స్పందిస్తూ.. ' నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే. బీఆర్ఎస్ పార్టీలోనే గెలిచా. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చా. అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ బిల్లులు ప్రవేశపెడితే, విప్ జారీ చేస్తే నేను మద్దతు ఇస్తా. నేనెప్పుడూ బీఆర్ఎస్ పార్టీని, అధిష్ఠానాన్ని విమర్శించలేదు. స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం నాకు దూరంగా ఉంది. నాది ఎలక్షన్ కోసం కాదు.. అభివృద్ధి కోసం ఆరాటం. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా' అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. నా జీతం నుంచి నెలకు రూ. 5 వేలు బీఆర్ఎస్ పార్టీకి కట్ అవుతున్నాయి. నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యానించారు. కడియం నీతులు చెప్పడం ఆపు. నువ్వు కాంగ్రెస్‌లో చేరావని స్పీకర్ ముందు అంగీకరించు. ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాలయాపన చేసి అనర్హత నుంచి కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఆధారాలు లేవని ఎనిమిది మందికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చారు' అని వివేకానంద తెలిపారు.

# ఆపరేషన్ స్మైల్ -- XII కార్యక్రమంలో 38 మంది బాల కార్మికులకు విముక్తి -- జిల్లా ఎస్పీ డా. శబరీష్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 4**

మహబూబాబాద్‌జిల్లా పోలీస్ కార్యాలయం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన చిన్నారుల గుర్తింపు లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జనవరి నెల రోజుల పాటు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ -- XII కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.

2026 జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టి మొత్తం 38 మంది బాలకార్మికులను గుర్తించి విముక్తి కల్పించామని, వారిలో 33 మంది బాలురు, 5 మంది బాలికలు ఉన్నారని వెల్లడించారు. వీరిలో 14 సంవత్సరాల లోపు 4 మంది, 14 సంవత్సరాల పైబడిన 34 మంది చిన్నారులు ఉన్నారని వివరించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై మొత్తం 18 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం మహబూబాబాద్ మరియు తొర్రూరు డివిజన్ల పరిధిలో పోలీసు శాఖతో పాటు మహిళా



శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, సంబంధిత ఎన్‌జీఓల సమన్వయంతో నిర్వహించబడిందన్నారు. ప్రధానంగా బాలకార్మికులు ఎక్కువగా పనిచేస్తున్న ప్రాంతాలను గుర్తించి వాటిని బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి, పెట్రోల్ బంకులు, చికెన్ సెంటర్లు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు, సూపర్ మార్కెట్లు, హోటళ్లు, బేకరీలు, నిర్మాణ పనులు, వివిధ వ్యాపార సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఈ తనిఖీలలో గుర్తించిన చిన్నారులు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాలకు చెందినవారుగా గుర్తించామని, సంబంధిత అధికారుల సహకారంతో వారిని సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

ప్రతి డివిజన్ పరిధిలో పోలీస్ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించడం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. బాలకార్మిక వ్యవస్థ పూర్తిగా నిర్మూలించేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని, చిన్నారులను అక్రమంగా పనిలో పెట్టుకునే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డా. శబరీష్ హెచ్చరించారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మున్సిపాలిటీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన....

**- అదనపు ఎస్పీ మహేందర్....**

**మెదక్ జిల్లా ,ప్రతినిధి, ఎర్ర పురుషోత్తం ఫిబ్రవరి04( జన సముద్రం న్యూస్):-**

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రామాయంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి, గొల్లిపర్తి, రెడ్డి కాలనీ, ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ విస్తృతంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయనున్న భద్రతా ఏర్పాట్లపై రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్ , ఎస్ఐ బాలరాజ్ గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని,





అప్రమత్తతతో ఉండాలని ఆదేశించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ గారు సూచించారు. ఎలాంటి ప్రలోభాలు, గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రామాయంపేట్ లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న సిబ్బందికి అప్రమత్తంగా ఉంటూ తనిఖీ చేయాలని, ప్రజలకు సూచిస్తూ 50,000/- కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేకపోతే నగదు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంట రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్ఐ బాలరాజ్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీ కేఎస్ రాష్ట్ర నూతన కార్యవర్గ ఆత్మీయ అభినందన సభ...

**~కేజీ కేఎస్ రాష్ట్ర కార్యవర్గానికి అభినందనలు - సమ్మయ్య గౌడ్ చిలువేరు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 4**

మహబూబాబాబాద్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది.రాష్ట్ర బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేయాలని తీర్మానించడం జరిగింది. దీనికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది పాల్గొని



జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర మహాసభలో ఎన్నుకున్న నూతన కార్యవర్గానికి సమాజ సేవకులు, చిలువేరు సమ్మిగౌడ్ మెమెంటో లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తోపాటుగౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్ ఎలికట్టె విజయకుమార్ గౌడ్, వంగ సదానందం గౌడ్, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేశం, వివిధ జిల్లాల నుండి వచ్చిన కేజీ కేఎస్ నాయకులకు,సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బొలగాని జయరాములు, గౌని వెంకన్న , బాల్నే వెంకట మల్లయ్య, వి వెంకట నరసయ్య, గౌని సాంబయ్య ,చౌగాని సీతారాములు, బూడిద గోపి, ఎస్ రమేష్ గౌడ్, ఎస్ వెంకట్ గౌడ్, మడ్డి అంజిబాబు, బుర్ర శ్రీనివాస్, యమ గాని ఎంకన్న ,రాగిరు కృష్ణయ్య, కొండం కరుణాకర్, మెరుగు వీరస్వామి, తదితరులకు అభినందనలు తెలియజేశారు...

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 4**

మహబూబాబాద్ జిల్లాలో సమాజంలోని వ్యక్తుల నడవడిక సక్రమంగా ఉండాలంటే చట్టాలను ఆచరించటం ఒక్కటే మార్గమని అయితే చట్టాలను తెలుసుకున్నప్పుడే ఆచరణ సాధ్యమవుతుందని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అసిస్టెంట్ లీగల్ ఎయిర్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కృష్ణ అన్నారు. బుధవారం సంస్థ ఆధ్వర్యంలో కంబాలపల్లి హైస్కూల్లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మనిషి పుట్టుక నుంచి



చనిపోయేదాకా ప్రతి దశ చట్టం చట్టంలో ఇమిడి ఉంటుందని కాబట్టి చట్టాల గురించి అవగాహన తప్పనిసరి అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి ఇది చట్ట వ్యతిరేకమని నాకు తెలియదని అనే అవకాశం లేదని దీనిని చట్టం ఒప్పుకోదని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉచిత న్యాయ సేవల చట్టం, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ తదితరాలను వివరించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన లఘు చిత్రాలు రక్షణ మరియు స్ఫూర్తిలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉప్పలయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 60 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సువర్ణ సమ్మేళనం

**~1963- 64 హెచ్ఎస్సీ బ్యాచ్ హుజూర్ నగర్**

**~అత్యతగా పలకరింపులు ఘనంగా సన్మానోత్సవాలు**

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5 సూర్యపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**

అమెరికాలో(ఇండక్టెడ్ ఇన్ టు డిస్టింగు షుడ్ ఇన్వెంటర్స్ గ్యాలరీ ఆఫ్ ఈస్ట్ మాన్ కోడాక్



కంపెనీ) స్థిరపడి ఎన్నో విజయాలు సాధించి హుజూర్ నగర్ కుమంచి పేరు తెచ్చి భారతదేశానికి తిరిగి వచ్చిన కన్నె గుండ్ల రామ్ నరసయ్య వచ్చిన శుభ సందర్భంగా 60 సంవత్సరాల తర్వాత బుధవారం కోట లక్ష్మీనరసింహారావు తోటలో పూర్వ విద్యార్థుల సువర్ణసమ్మేళనం నిర్వహించారు ఒకరికి ఒకరు ఆప్యాయతగా పలకరించుకుని ఆనంద ఉత్సవాల మధ్య అపూర్వ సమ్మేళనం జరుపుకున్నారు 19 63-64 హెచ్ ఎస్ సి హుజూర్ నగర్ జడ్పీ హైస్కూల్ బ్యాచి పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత వైభవంగా జరుపుకున్నారు జ్ఞాపికగా ఫోటోలు తీసుకొని ఒకరికి ఒకరు సన్మానం చేసుకొని గ్రూప్ ఫోటోలు పంచుకున్నారు తోటి స్నేహితుల బాగోగులు కూడా ఒకరికి ఒకరు పలకరించుకుంటూ తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముత్తినేని వెంకటేశ్వర్లు వేముల వెంకటేశ్వర్లు ఒక్క వంతుల కోటేశ్వరరావు కన్న గుండ్ల రామ్ నర్సయ్య ఎంబి దేవదానం డేవిడ్ రాజ అలుగుబెల్లి లక్ష్మారెడ్డి అలుగుబెల్లి కృష్ణారెడ్డి కోట సూర్యప్రకాశవ ఆకు మడుపుల హనుమంతు కుక్కడపు కాశయ్య కర్నాటి రామయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం...





**- రాంపూర్ గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ ( నెల్లి రాజు)...**

**మెదక్ జిల్లా,ప్రతినిధి, ఎర్ర పురుషోత్తం ఫిబ్రవరి04(జన సముద్రం న్యూస్):-**

గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతా, గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడపడమే నా నా లక్ష్యమని కొల్చారం మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ ( నెల్లి రాజు ) అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేస్తూ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు. బుధవారం కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో మాట్లాడుతూ ఆలయాల వద్దకు కరెంటు సరఫరా తో పాటు గ్రామంలో మురికి కాలువల మరమ్మత్తులు తోపాటు సిసి రోడ్డు ఇరువైపులా మట్టి వేషయమని పేర్కొన్నారు ప్రజల దాహార తీర్చేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు తో పాటు తన సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు గ్రామంలో విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడి బల్బులు బిగించామన్నారు ప్రభుత్వం నుంచి విడుదలైన అభివృద్ధి పనులు కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పది లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రజలు నమ్మకాన్ని మమ్ము చేయకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవ చేయడమే నా లక్ష్మన్నారు ఏది ఏమైనా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు నా సొంత డబ్బులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు నల్ల పోచమ్మ గుడి వద్దకు కరెంట్ సరఫరా లేకపోవడంతో గత పది సంవత్సరాల నుంచి గ్రామస్తులు గతంలో పాలించిన సర్పంచులను అడిగిన పట్టించుకోలేదని తెలిపారు విద్యుత్ అధికారులతో మాట్లాడి ఐదు స్తంభాలు వేసమన్నానారు విద్యార్థులకు ఇబ్బందులు కలవకుండా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారం వేరే చోటికి మార్చి గుడికి కరెంటు సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం వార్డు సభ్యులు బాలమణి మధు రాందాస్ గోవర్ధన్ రెడ్డి విట్టల్ రెడ్డి సాయిరాం రవి ముదిరాజ్ విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ సంగమేశ్వర్ రెడ్డి తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# న్యాయవాదికే న్యాయం లేకపోతే... సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి?





**మొయినాబాద్ జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 04:**

న్యాయవాదుల్లో ఆగ్రహ జ్వాలలు మొయినాబాద్ మండల్ కేతిరెడ్డిపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. స్వప్న (34) అనే యువ న్యాయవాదిని హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. హత్యకు గురైన స్వప్న మృతదేహం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటనపై న్యాయవాదుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ దారుణ హత్యను నిరసిస్తూ చేవెళ్ల కోర్టును న్యాయవాదులు బైకాట్ చేశారు. న్యాయవాదుల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. “న్యాయవాదికే న్యాయం లేకపోతే... సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి?” అంటూ న్యాయవాదులు ఆవేదనను తెలుపుతున్నారు. ఆస్తి తగదలే ఈ హత్యకు కారణమని తెలుస్తుంది.

# మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా మహబూబాబాద్ టౌన్ పరిధిలో 20 మంది రౌడీషీటర్ల బైండోవర్:

**~టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 4**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో మున్సిపాలిటి ఎన్నికల్లో ప్రజలు భయం లేకుండా, స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మహబూబాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఆదేశాల మేరకు టౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం 20 మంది రౌడీషీటర్లను మహబూబాబాద్ ఎమ్మార్వో సమక్షంలో బైండోవర్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు



పాల్పడకుండా ఉండాలనే షరతులతో ఎమ్మార్వో వారి నుండి షూరిటీ తీసుకుని సెల్ఫ్ షూరిటీపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై లు సిహెచ్ . అరుణ్ కుమార్, టీ. ప్రశాంత్ బాబు, ఎస్.కె . షాకీర్, బి. మౌనిక, ఎండీ. అలీం హుస్సేన్, యు . సూరయ్య మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఏ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన ముఫ్తి అంజద్ అలీ ఖాస్మి

**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 4 దేవరకొండ. నల్గొండ జిల్లా**

దేవరకొండ పట్టణంలోని స్థానిక డిండి చౌరస్తాలోని ఈద్గా కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం ఏ ఎస్టేట్ కార్యాలయాన్ని బుధవారం నాడు దేవరకొండ ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉపాధిలో రాణించాలని, నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగి ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న ఎం ఏ ఎస్టేట్ నిర్వహకులు జేసీబీ బాబా మరియు అబ్రార్ ఖాసిమ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్. అజీముద్దీన్, ఎండి జావిద్ అలీ, ఎం డి ఇలియాస్ పటేల్, యండి ఖుద్రతుల్లా, యండి ఇమ్రాన్, యండి షబ్బీర్, యండి అసిఫ్, యమ్ ఏ ముత్తఖి, యండి వాజీద్ పాషా, ఎస్ కె నవీద్, ఎస్ డి మొయిన్ పాషా, సోహెల్ తదితరులు పాల్గొన్నారు



## రాణిగంజ్ డిపో నందు కార్గో పార్సిల్ ను వేలంవేయబడును

**50% శాతానికి వసూలు వేలం వేయబడును**

**4 ఫిబ్రవరి జన సముద్రం సికింద్రాబాద్**

సికింద్రాబాద్ రాణిగంజ్ డిపో నందు కార్గో పార్సెల్ సర్వీస్ లో అన్ క్లైమ్ పార్సిల్ వాటి గడువు ముగిసిపోవడంతో తీసుకెళ్లని పార్సలను వేలం పాట ద్వారా వేలం వేయాలని రాణిగంజ్ డిపో మేనేజర్ ఈ శ్రీధర్ గారు ఒక ప్రకటనలో తెలియజేయడం అయినది తేదీ 06-02-2026 శుక్రవారం నాడు మధ్యాహ్నం 14:00 నుండి సాయంత్రం17:00 రాణిగంజ్ డిపో ఆవరణలో వేలంపాట నిర్వహించడం జరుగుతుంది వేలంపాటలో వస్తువుల వివరాలు క్లాత్, ఎలక్ట్రికల్, జర్నల్, ఆటోమొబైల్, మొదలగు వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు కనుక ఆసక్తి ఉన్నవారు ఈ వేలంపాటలో పాల్గొనవచని డిపో మేనేజర్ తెలిపారు



## ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహా శివరాత్రి జాతర నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.....

**- మహాశివరాత్రి ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.....**

**- గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలవకుండా విస్తృత ఏర్పాట్లు.....**

**- ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , డీఎస్పీ ప్రసన్న కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఏడుపాయల హరిత హోటల్ నందు రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.......**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర పురుషోత్తం ఫిబ్రవరి04( జన సముద్రం న్యూస్):- మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలిఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని



పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.
గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

### - మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు...

2 ఫైర్ డిపార్ట్మెంట్ ద్వారా అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం అందుబాటులో ఉంచుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 5 ప్రదేశాలలో క్యాంప్ లు, నాలుగు 108 అంబులెన్సు లు,లక్ష వో ఆర్ ఎస్ ప్యాకెట్ లు, మందులు, అంత్యవసర మందులు,28 మంది డాక్టర్లు, డిప్యూటీ



డిఎం అండ్ హెచ్ ఓ 4, 80 మంది ఆయుష్ డాక్టర్లు, ఏఎన్ఎంలు100, ఇతర వైద్య సిబ్బంది మొత్తం 300 మంది పనిచేస్తారని తెలిపారు.
ఆర్టీసీ ద్వారా ప్రతి రోజు వివిధ రూట్లలో 140 బస్సులు మూడు రోజుల పాటు మొత్తం 420 బస్సులు నడుస్తాయని తెలిపారు. టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు తిరుగుతాయి తెలిపారు.

### - ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు....

మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల సమన్వయంతో 144 నల్లాలు, 45 మంది మానిటరింగ్ చేస్తారని,400 మంది కార్మికులు,498 మరుగు దొడ్లు, వాటర్ ట్యాంకర్లు 40, ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.
జిల్లా పంచాయతీ శాఖ ద్వారా 18 మంది సెక్టార్ అధికారులు,180 మంది పంచాయతీ కార్యదర్శులు,640 మంది మల్టీ పర్పస్ కార్మికులు,రెండు షిఫ్టులో పని చేయనున్నారు .13 తేదీ నుంచి 18 వ తేదీ వరకు పనులుచేయనున్నారు. డస్ట్ బిన్స్, బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయనున్నారు.

### - పోలీసు బందోబస్తు...

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 04 డీఎస్పీలు, 23 మంది సీఐలు, 80మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 250 మంది కానిస్టేబుళ్లు, 84 మంది మహిళా కానిస్టేబుళ్లు, 234 మంది హోంగార్డులు, 14మంది మహిళా హోంగార్డులు మొత్తం 829 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, నాగ్సన్పల్లి సర్పంచ్ సుశీల, ఆలయ కార్య నిర్వహణ అధికారి, వీరేశం, తాసిల్దార్ సతీష్ కుమార్, కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస చారి, వివిధ శాఖల జిల్లా అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన నీటిపారుదల శాఖ డి ఈ నాగమల్లేశ్వరరావు.



**- కాంట్రాక్టర్ కాసుల కక్కుర్తి, అధికారుల పర్యవేక్షణ లోపం, రైతుల పాలిట శ్యాపము.**

**- నాలుగు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న రైతులు.**

పినపాక, ఫిబ్రవరి 4, జన సముద్రం న్యూస్.

పినపాక, గోపాలరావు పేట, తోగ్గూడెం గ్రామాలలో చెరువులను డి ఈ నాగమల్లేశ్వరరావు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆనాటి అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ కాసుల కక్కుర్తి పనులతో కప్పలకుంట, బాపని కుంట, చీమలచెరువు అలుగుల మరమ్మత్తులు నాసిరకంగా నిర్మించారు అందుకే మూడు చెరువుల అలుగులు ధ్వంసం అయ్యాయి అని,అప్పటి అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే కాసుల కోసం ఆశపడ్డ కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించి ఉంటారని వారు చేసిన అన్యాయానికి ప్రభుత్వ సొమ్మును లూటీ చేయడమే కాకుండా నాలుగు సంవత్సరాలుగా నీటి ఎద్దడితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలపడంతో అలుగుల ఎస్టిమేట్ తీసుకొని త్వరగా పనులు వచ్చే విధంగా కృషి చేస్తామని డి ఈ నాగమల్లేశ్వరరావు తెలిపారు. అలాగే బాపని కుంట అలుగు మరమ్మత్తులకు 9 లక్షల మంజూరు అవటం జరిగిందని త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు బాపనకుంట రైతులకు తెలిపారు. అక్కడినుండి మూడు కిలోమీటర్లు అడవిలో నడిచి స్వయంగా చెక్ డ్యామ్ పరిశీలించారు. అన్ని చెరువులను పరిశీలించిన డి ఈ నాగమల్లేశ్వరరావు కావలసిన పనులు ఎస్టిమేషన్ వేసి పంపి పరిష్కారం చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరేష్, వర్క్ ఇన్స్పెక్టర్ సింగరయ్య, తోగ్గూడెం ఉప సర్పంచ్ అచ్చ నవీన్, రైతులు గంగరబోయిన , పులిగుజ్జు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి మంత్రి పొన్నం

**ప్లాస్టిక్ విడిచి.. క్యాన్సర్ను తరిమికొట్టండి మంత్రి పొన్నం**

ఎల్కతుర్తి పిబ్రవరి 04 (జనసముద్రం)



మహిళలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధిపై అవగాహన పెంచుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.ఎల్కతుర్తి మండల నియోజకవర్గంలోని మహిళలను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ తన నివాసం నుంచి ఒక ప్రత్యేక సందేశం విడుదల చేశారు. నిత్య జీవితంలో విస్తృతంగా ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ వస్తువుల వల్ల క్యాన్సర్ ముప్పు పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆహారం నిల్వ చేసే ప్లాస్టిక్ పాత్రలు, నీటి సీసాలు, వంటింటి సామగ్రి ఆరోగ్యానికి హానికరమని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్టీల్ పాత్రలను పంపిణీ చేస్తోందని, వాటినే ప్రతీ కుటుంబం తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా స్టీల్, గాజు, మట్టి పాత్రలను వాడటం ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని మంత్రి తెలిపారు.ప్రత్యేకంగా మహిళలు కుటుంబ ఆరోగ్యానికి కేంద్ర బిందువులుగా ఉంటారని, వారి చిన్న మార్పులే పెద్ద ఆరోగ్య విప్లవానికి దారితీస్తాయని ఆయన పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు.ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.ప్లాస్టిక్ రహిత జీవనశైలి ద్వారా ఆరోగ్యవంతమైన కుటుంబాలు,ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# అసమానతలు లేని తెలంగాణ నిర్మాణం....

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర పురుషోత్తం ఫిబ్రవరి04( జన సముద్రం న్యూస్):- వివక్ష, అసమానతలకు తావు లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఫిబ్రవరి 4న తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఏడుపాయల హరిత హోటల్ లో బుధవారం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్,లు



పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు.దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలు, దివ్యాంగుల అభ్యున్నతికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రాజ్యాంగం కల్పించిన మౌలిక



హక్కులు, సమానత్వం, సోదరభావం వంటి విలువలను ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు.ఈ సందర్భంగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య,ఆర్ డి ఓ రమాదేవి,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా లో ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం...







**- డిఆర్ఓ భుజంగరావు.....**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర పురుషోత్తం ఫిబ్రవరి04( జన సముద్రం న్యూస్):- అసమానతలకు, వివక్ష లేకుండా సమానత్వం తో కూడిన సమాజాన్ని నిర్మించడమేతెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రధాన లక్ష్యమని డిఆర్ఓ భుజంగరావు అన్నారు. బుధవారం తెలంగాణ సామజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి అద్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిఆర్ఓ భుజంగరావు పాల్గొన్నారు.
ముందుగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ ను చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమానత్వం, సాధికారత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమంనిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో వివక్షలు ,అసమానతలు,వర్గాభేదలు లేకుండా చూడాలని, రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతలు అందరికి అందాలని ,బలహీన వర్గాలకు సమన అవకాశాలు ఇవ్వాలని , సామజిక న్యాయం అణగారిన వర్గాలకు అందేలా జిల్లా లోని అన్ని శాఖల అధికారులు ఈ అంశం పై అందరికి అవగాహన కల్పించాలని కోరారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

**-పటిష్ఠ బందోబస్తును కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సమీక్షించిన సీపీ గౌష్ ఆలం**



కరీంనగర్(జనసముద్రం న్యూస్): ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు రేపు (ఫిబ్రవరి 5న) కరీంనగర్ జిల్లా, చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ శివారులో పర్యటించనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో బుధవారం నాడు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పోలీస్ కమిషనర్ (సీపీ) క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### క్షేత్రస్థాయి పరిశీలన

గుమ్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం, హెలిపాడ్ మరియు పార్కింగ్ స్థలాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సీపీ అధికారులను ఆదేశించారు.

### పటిష్ఠ బందోబస్తు

బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు, సిబ్బందికి, సీపీ మ్యాప్ ద్వారా రూట్ మ్యాప్ మరియు విధులను వివరించారు. ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా భారీ పోలీస్ మోహరింపును ఏర్పాటు చేసినట్లు సీపీ స్పష్టం చేశారు.

### డ్రోన్ నిఘా

సభా ప్రాంగణం మరియు చుట్టుపక్కల ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టారు.



### ట్రాఫిక్ మరియు పార్కింగ్

సభకు వచ్చే భారీ జనం మరియు వాహనాల దృష్ట్యా ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ట్రాఫిక్ విభాగాన్ని ఆదేశించారు.

### సౌకర్యాలు

సభా ప్రాంగణంలో బారికేడ్ల నిర్మాణం, ప్రజల రాకపోకల మార్గాలను పరిశీలించి, భద్రతా ప్రమాణాల మేరకు సూచనలు చేశారు. ?ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు రెవెన్యూ, ఫైర్, ఆర్ అండ్ బి (=ఒడీ), ఫారెస్ట్, వైద్య, ఎక్సైజ్, మరియు ఐ అండ్ పిఆర్ (×ద్గూ=) విభాగాల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 26వ వార్డు కోలా సైదమ్మ శ్రీనివాస్ గౌడ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ శ్రీ అభి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజ నిర్వహించి ఇంటింటి ప్రచారం ముమ్మరంగా కొనసాగించారు

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి




ఈరోజు హుజూర్నగర్ మున్సిపాలిటీ లోని శ్రీనివాస్ గౌడ్ 26 వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థినిగా కోలా సైదమ్మ శ్రీనివాస్ గౌడ్ గారి విజయాన్ని కాంక్షిస్తూ హుజూర్నగర్ పట్టణంలోని 26 వార్డులో కల అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం లో పూజలు జరిపి భారీ ర్యాలీతో ప్రచారం మొదలు పెట్టాము ఈ 26 వార్డులో ప్రజలందరూ ముక్తకంఠంతో టిఆర్ఎస్ పార్టీ నే నే గెలిపిస్తామని హార్దర అభిమానాలు చూపించారు ఈ ఒక్క కార్యక్రమంలో కోలా శ్రీనివాస్ గౌడ్ తొడ నరసింహారావు గారు బెక్కం లింగయ్య గారు వట్టికూటి జంగమయ్య గారు ఏనుగుల వీరభద్రం గారు వీర్ల వీరేందర్ గారు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్యక్రమములో డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 05**

బుధవారం రోజున ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమము.కమిషనర్ జిహెచ్ఎంసి వారి ఆదేశానుసారము నేడు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం లో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ లోని లాలాపేట్ ఫ్లైఓవర్ , విష్ణుపురి కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జ్ మరియు తాళ్లబస్తి రైల్వే అండర్ బ్రిడ్జి పరిసర ప్రాంతాలను శుభ్రపరచడం జరిగినది.



కార్యక్రమంలో జకియా సుల్తానా డిప్యూటీ కమిషనర్ మల్కాజిగిరి సర్కిల్ వారు మాట్లాడుతూ లాలాపేట్ ఫ్లైఓవర్ పైన ప్లాస్టిక్ కవర్లలో చెత్త తెచ్చి అతివేగంగా వెళుతూ విసిరివేయిచున్నారు అని అలా చేయటం వల్ల పాద చారులకు ఇతర వాహనదారులపై పడి ప్రమాదాలు కూడా సంభవించుచున్నాయని అపరిశుభ్రంగా అసౌకర్యం గా ఉంటుందని, అట్టివారికి భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించినారు, గతంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి ఫ్లైఓవర్ పై అనేకసార్లు ప్రమాదాలు కూడా జరిగాయని ప్రజలు దయచేసి ఫ్లైఓవర్ పైన చెత్తలు విసిరివేయడం మానాలని తెలిపినారు, ప్రతి ఇంటికి జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కు తమ ఇంటిలోని చెత్తను అందించి ప్రతి నెల 100 రూపాయలు ఇచ్చినట్లయితే మన నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చుదుకోవచ్చని తద్వారా అంటువ్యాధుల ప్రబలకుండా ఉంటాయని అందం అందమైన నగరంగా కూడా ఉంటుందని తెలిపినారు. బహిరంగ చెత్త ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంత కాలనీవాసులకు అవగాహన కల్పించటం మైకుల ద్వారా నిఘా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం తదితర కార్యక్రమాలు చేపట్టుచున్నట్టు తెలిపినారు రోడ్ల పైన చెత్త మరియు భవన నిర్మాణ వ్యర్థాల వేసిన వారికి భారీ జరిమానాలు విధించుచున్నట్లు గత 2 రోజుల పాటు సుమారు 20వేల వరకు జరిమానాలను విధించినట్లు తెలిపినారు, రోడ్లపై చెత్త వేసి వారికి మరియు భవన వ్యర్థాలు వేసిన వారికి జరిమానాలు విధిస్తూనే ఉంటామని తెలిపినారు

కార్యక్రమంలో శ్రీమతి జకియా సుల్తానా డిప్యూటీ కమిషనర్ మల్కాజిగిరి శ్రీ మహేశ్వర్ కార్యనిర్వాహక ఇంజనీరు మౌనిక అసిస్టెంట్ ఇంజనీరు ఘన ఉ వ్యర్థ మరియు శ్రీనివాస్ సూపర్వైజర్ యాదగిరి జవాన్, బుడంపల్లి గిరి,వసంత అలీ నవాజ్ చిట్టిబాబు ప్రభాకర్ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఏ తదితరులు పాల్గొని శానిటేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని పర్యవేక్షించినారు

# అన్ని వర్గాలకు సమన్యాయం,సామాజిక సాధికారతే లక్ష్యం - తహసిల్దార్ గొంది గోపాలకృష్ణ.

**- తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ వేడుకలు.**



పినపాక తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పినపాక తహసీల్దార్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గొంది గోపాలకృష్ణ మాట్లాడుతూ అన్ని వర్గాలకు సముచిత, సమాన న్యాయం కల్పించాలని ఉద్దేశంతో ఆ దిశగా ఆశయ సాధన కోసం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని,సామాజిక సమానత్వం, సోదరభావం ప్రాధాన్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సీనియర్ సహాయకులు వై.శ్రీనివాసరావు, జూనియర్ సహాయకులు అఖిల్, జిపిఓలు సతీష్ కుమార్, వెంకటమ్మ, లక్ష్మయ్య, నాగయ్య, నాగరాజు, రామకృష్ణ, నవీన్, యువకుమార్, ముద్రాక్షకులు రవికుమార్, భూభారతి ఆపరేటర్ అఖిల్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపిస్తే పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..





**16వ వార్డులో ఒక్కసారి అవకాశం ఇవ్వండి:**

**స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి దొడ్ల విజయలక్ష్మి**

**సదాశివపేట 04 ఫిబ్రవరి (జనసముద్రం న్యూస్ ):**

సదాశివపేట పట్టణంలోని 16వ వార్డులో స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దొడ్ల విజయలక్ష్మి , భారీ సంఖ్యలో కార్యకర్తలతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ, తన సతీమణి దొడ్ల విజయలక్ష్మికి పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఒక్కసారి అవకాశం ఇస్తే వార్డును అభివృద్ధి చేసి, పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజలందరికీ న్యాయం చేసే విధంగా పని చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం అభ్యర్థి దొడ్ల విజయలక్ష్మి మాట్లాడుతూ, పెద్ద మనసుతో తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా పనిచేస్తానని అన్నారు. ఒకే వ్యక్తికి పదేపదే అవకాశం ఇవ్వడం కాకుండా, కొత్త అభ్యర్థినైన తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆమె ప్రజలను కోరారు.

ఈ ప్రచార కార్యక్రమంలో వెంకటాపురం హేమలత, పట్నం సరిత, గువ్వల లక్ష్మి, దొడ్ల మంగమ్మ, దొడ్ల లక్ష్మి, దొడ్ల ఈశ్వరమ్మ, మేకల అఖిల తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా

**ఎల్కతుర్తి పిబ్రవరి 04 (జనసముద్రం)**

ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో బుధవారం సాయంత్రం ఎస్సై ఏ.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ ఉబేదుల్లా ఆధ్వర్యంలో స్టేషన్ కానిస్టేబుల్స్‌తో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఉపయోగించి ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులపై ప్రత్యేక దృష్టి సారించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ, రోడ్డు భద్రతకు సంబంధించిన పలు ముఖ్య సూచనలు ఎస్ఐ ఉబేదుల్లా వివరించారు.హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, వేగ నియంత్రణ పాటించడం, ట్రాఫిక్ నిబంధనలు గౌరవించడం,



సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని పోలీస్ అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహన చోదకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, పలువురికి చాలన్లు విధించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఉబేదుల్లా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అత్యంత అవసరమని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.పోలీస్ శాఖ చేపడుతున్న ఈ చర్యలతో ఎల్కతుర్తి మండల కేంద్రంలో రోడ్డు



భద్రత మరింతమెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు విద్యుత్ మోటర్ తొలగింపు.

**పినపాక, ఫిబ్రవరి 4, జన సముద్రం న్యూస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం లోని పాండురంగాపురం గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్‌కు అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మోటర్లను ఎంపీడీఓ వెంకటేశ్వర రావు తొలగించారు. పినపాక మండలం లోని పాండురంగాపురం , వెంకటరావుపేట, గ్రామాల్లో ఆయన ఇంటింటికి భగీరథ నల్లాలను పరిశీలించారు. ఈ చర్యల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా అక్రమ కనెక్షన్లను గుర్తించి తొలగించారు. గ్రామంలో ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ




చర్యలు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ చర్యలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ప్రశాంతి, నాగిని, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి అంబేద్కర్ సర్కిల్‌లో ఆర్టీసీ బస్సుల ఢీకొన్న ఘటన, ప్రయాణికుల్లో ఆందోళన

**ఎల్కతుర్తి పిబ్రవరి 04(జనసముద్రం)**

హనుమకొండ డిపో, సిరిసిల్ల డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు ఎల్కతుర్తి చౌరస్తా (అంబేద్కర్ సర్కిల్) వద్ద ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రాంతంలో ఇలాంటి రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతుండటంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు డ్రైవర్లకు సరైన అవగాహన, మార్గనిర్దేశం కల్పించకపోవడమే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణమని ఎల్కతుర్తి మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సదుద్దేశంతో ఎల్కతుర్తి సర్కిల్‌ను



సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినప్పటికీ, డ్రైవర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా ప్రమాదాలు కొనసాగుతున్నాయని విమర్శిస్తున్నారు.సంబంధిత డిపో మేనేజర్లకు పలుమార్లు సమాచారం అందించినప్పటికీ, బస్టాండ్‌లో నిలపాల్సిన బస్సులను రోడ్డుపైనే నిలిపి ప్రయాణికులను ఎక్కించడం, దించడం, రాంగ్‌రూట్‌లో డ్రైవింగ్ చేయడం వంటి అవకతవకలు కొనసాగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలను డిపో మేనేజర్ల దృష్టికి తీసుకెళ్లినా, అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి, సరైన మార్గనిర్దేశకాలు, కఠిన చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించి, ఆర్టీసీ సంస్థ ప్రతిష్ఠను కాపాడడంతో పాటు ప్రజల ప్రాణాలను రక్షించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# హామీల అమలులో విఫలం కారణంగానే చొప్పదండిలో సీఎం రేవంత్ రెడ్డి సభ

**-బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్**



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

కొత్తగా ఏర్పడినటువంటి మున్సిపాలిటీలో బిజెపి గెలుస్తుందని భయంతో సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సభ పెట్టడం కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు తనానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితీరుకు నిదర్శనం. ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలు కౌలు రైతులకు రైతు భరోసా, రైతుబంధు, వృద్ధాప్య పెన్షన్, నిరుద్యోగ భృతి మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, మహిళలకు లాప్టాప్ లు స్కూటీలు ఇచ్చిన తర్వాతనే ఎన్నికల్లో ఓటు అడగాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ డిమాండ్ చేశారు.

# మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రారంభం

**చింతపల్లి ఫిబ్రవరి 4 జనసముద్రంన్యూస్**

చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి బుధవారం ఉపాధి హామీ కూలీలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ పరిధిలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ గారు పరిశీలించి, కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ పనులను నాణ్యతతో, పారదర్శకంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సర్పంచ్ సూచించారు. అనంతరం



గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి స్వయంగా వడ్డించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ



వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు

# పాటి, బొగంపల్లి రోడ్లను పరిశీలించిన డి .ఆర్. డి .ఓ .పి డి. కిషన్,

**-రోడ్డు నిర్మాణానికి ఫిర్యాదు పై స్పందించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 4:**

నెన్నెల మండలంలోని కోణంపేట (పాటి), మన్నెగూడెం (బొగంపల్లి) ఆదివాసీ గిరిజన గ్రామాల ప్రజలు సోమవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు రోడ్డు నిర్మాణం పై చేసిన ఫిర్యాదు పై కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం రోజున మంచిర్యాల జిల్లా డిఆర్డిఓ పిడి. కిషన్. గిరిజన గ్రామాలను సందర్శించి పరిశీలించారు. గిరిజన గ్రామాలకు రోడ్డు



మరియు కల్వర్ట్ మంజూరు,సీఎం గిరివికాస పథకం క్రింద మంజూరు అయిన బోర్లకు విద్యుత్ లైన్ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎండీపీవో అబ్దుల్ హై, మన్నెగుడెం సర్పంచ్ మధుకర్,ఎపివో నరేష్,ఈసి స్వామి,టి. ఎ కళ్యాణ్, ఎఫ్.ఎ చీకటి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీఅభ్యర్థి రామస్వామి మద్దతుగా మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ ప్రచారం



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4**



13వ వార్డు కల్వకుర్తి మున్సిపాలిటీ అభ్యర్థి రామస్వామి మద్దతుగా 13వ వార్డు కల్వకుర్తి ఇన్చార్జిగా మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ ప్రచారంలో భాగంగా ఈరోజు ఉదయం ప్రచారం చేయడం జరిగింది టిఆర్ఎస్ పార్టీ 100% గెలుస్తుందని మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ అన్న వెంట 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రామస్వామి ముఖ్య నాయకులు కార్యకర్తలు అతికేసంకెలో పాల్గొన్నారు

# రాముడిగా కనిపిస్తాను..

## 'వారణాసి'లో తన పాత్ర గురించి చెప్పిన మహేశ్




'వారణాసి'లో లుక్స్ కోసం ఎన్నో రిహార్సల్స్ చేశాం. 2024 నుంచి ఈ పనిలోనే ఉన్నాం. గతేడాది జర్మనీ కూడా వెళ్లాం. రాజమౌళి ప్రతి చిన్న విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారు. ఎన్నిసార్లు అయినా రిహార్సల్స్ చేస్తారు. నేను ఇందులో రాముడి పాత్ర పోషించాను. రాముడు అంటేనే హుందాతనం.. ఆయనకు ప్రత్యేకమైన భంగిమ ఉంటుంది. నిలబడే విధానం దగ్గర నుంచి పాత్రలో నటించడం వరకూ ఎన్నో రిహార్సల్స్ చేశాం. 2,3 నెలలు దానికోసమే కష్టపడ్డాం. రాజమౌళి నేను పరిగెత్తే విధానాన్ని కూడా మార్చారు. దానికోసం 6 నెలలు శిక్షణ తీసుకున్నాను. సినిమాలో రెండు షాట్ల కోసం ఇదంతా చేశాం. ఆయనకు సినిమాపై ఉన్న శ్రద్ధ ఎలాంటిదో చెప్పడానికి ఈ ఒక్క విషయం చాలు. ఎన్నో వర్క్‌షాప్‌లు నిర్వహించారు. యూరోపియన్ శిల్పాలు పరిశీలించారు.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వారణాసి' ఒకటి. ఈ సినిమా అప్‌డేట్స్ ఎప్పుడెప్పుడు వస్తాయా అని అభిమానులతో పాటు సెలబ్రిటీలు కూడా ఆసక్తిగా ఉన్నారు. తాజాగా ఈ చిత్ర బృందం ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఎన్నో విశేషాలు పంచుకుంది. ఈ సినిమాలో వారి పాత్రల దగ్గర నుంచి కథ ఎలా మొదలైంది వరకూ మహేశ్ బాబు చెప్పిన విశేషాలు మీకోసం..

### మొదట భయపడ్డాను..

15 ఏళ్ల క్రితమే రాజమౌళి దర్శకత్వంలో చేయాల్సిఉంది. ఇప్పటికి అది కుదిరింది. 'ఆర్ఆర్ఆర్' పూర్తయిన తర్వాత ఏడాది పాటు దీని స్క్రిప్ట్ గురించి ఆలోచించారు. నన్ను ఆఫీసుకు పిలిచి 'వారణాసి' స్క్రిప్ట్ గురించి చెప్పారు. కథ విని ఆశ్చర్యపోయాను. ఇప్పటివరకూ రాజమౌళి చేసిన అన్ని చిత్రాల కంటే ఇది భిన్నంగా ఉంటుంది. ఇందులో ఎన్నో అంశాలు ఉన్నాయి. యాక్షన్, అడ్వెంచర్, పురాణాలు, టైమ్ ట్రావెల్.. ఇలా ఎన్నో ఉన్నాయి. రాజమౌళి అభిమానిగా ఈ సినిమా కోసం నేనూ ఆసక్తిగా ఉన్నాను. ఇందులో హీరోగా చేయడానికి మొదట్లో భయపడ్డాను. రాజమౌళి కథను వివరించిన విధానం నా భయాన్ని పోగొట్టింది.

### రెండు షాట్ల కోసం ఆరు నెలలు..

### విలన్‌ల పాత్రలు ఇష్టమన్నారు

రాజమౌళి నాకు స్క్రిప్ట్ వివరించిన తర్వాత ఆయనకు నేను ఒక మెసేజ్ పెట్టా. 'మీ దర్శకత్వంలో చేయడం చాలా ఆనందంగా ఉంది. మీరు కథ వివరించిన విధానానికి ఆశ్చర్యపోయాను' అని పంపా. ఆ మెసేజ్‌కు రాజమౌళి ఇచ్చిన రిప్లై తెలుసా.. 'నాకు నా సినిమాల్లో విలన్‌లు అంటే చాలా ఇష్టం. ఆ పాత్రలను ప్రేమిస్తున్నాను' అని పంపారు. 'నాకు కూడా ప్రతినాయకులంటే ఇష్టమే' అని నేను కూడా సరదాగా రిప్లై పెట్టాను. ఈ సినిమా భారీస్థాయిలో విడుదలవుతుంది. ఆయన ఎప్పుడూ సాంకేతిక అంశాలను నటీనటులకు వివరించరు. ఆ కష్టమంతా తనే చూసుకుంటారు. మేం ఒక్కసారి కూడా కనీసం మానిటర్ చూడలేదు. షాట్ పూర్తవగానే మరో సన్నివేశంలోకి వెళ్లేవాళ్లం.



"నేను రోజూ ఎక్కువగా వాడే పదం ఐ లవ్ యు. అది కూడా నా కూతురి కోసమే" అని అంటోంది హిందీ తార దీపికా పదుకొణె. కథల ఎంపికలో ఆచితూచి అడుగులేసే కథానాయికీమె. ప్రస్తుతం ఓవైపు తల్లిగా తన బాధ్యతల్ని నిర్వర్తిస్తూనే..

# నేను ఎక్కువగా వాడే పదం అది

రాబోయే ప్రాజెక్టుల కోసం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దీపిక తన కుమార్తె గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "ఇప్పుడు నా ప్రపంచమంతా నా కూతురు దువా చుట్టూనే తిరుగుతుంది. ఆమె నాకు అన్నింటికన్నా ఎక్కువ" అంది. అలానే నేర్చుకోవడం అనేది రోజువారీ జీవితంలో భాగం కావాలని చెబుతోంది దీపిక. "కెరీర్ మొదట్లో పరిశ్రమను, కళను, మాధ్యమాన్ని అర్థం చేసుకోవడంపైనే ఉండేది. ఇప్పుడు పరిశ్రమలో మరింత మెరుగ్గా ఎలా రాణించాలో ఆలోచిస్తున్నా. అందుకే నేర్చుకోవడం ఎప్పుడూ ఆగకూడదు" అని చెప్పుకొచ్చింది దీపిక.



# ఆ పర్యటన నేర్పిన పాఠాలెన్నో!

ఒకానొక టైమ్‌లో అసలేం చేస్తున్నానా.. అనే ఆలోచనతోనే చిత్ర పరిశ్రమ నుంచి కొంతకాలం విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్ తెలిపారు. 'సాలా ఖడూస్' చిత్రానికి ముందు తను చేస్తున్న పనుల కారణంగా విశ్రాంతి అవసరమనిపించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్‌లోని పలు జ్ఞాపకాలను పంచుకున్నారు."నేను స్విట్జర్లాండ్‌లో ఓ పాట చిత్రీకరణ కోసం రోడ్డు మధ్యలో నిల్చున్నాను. అక్కడే కూర్చున ఓ రైతు మమ్మల్ని నిర్లక్ష్యంగా చూడడం గమనించాను. ఆ సన్నివేశం నాకు బాధనిపించింది. అప్పుడు అతనివైపు చూసి చెన్నైకి రా నేనెవరో నీకు చూపిస్తానని మనసులో అనుకున్నాను. కానీ, వెంటనే ఓ ఆలోచన నాలో చేరింది. నటుడిగా ఎన్నో పాత్రలు చేసి స్టార్ అయ్యాను కానీ వ్యక్తిగతం నేను ఏం సాధించాను అనే ప్రశ్న నాలో మొదలైంది. అందుకే నన్ను నేను తెలుసుకోవడానికి షూటింగ్‌లకు స్వస్తి చెప్పి దేశవ్యాప్తంగా తిరిగాను. గడ్డం పెంచుకొని సాధారణ వ్యక్తిలా చెన్నై చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు భారత్‌లోని ఎన్నో అందమైన ప్రదేశాలకు వెళ్లాను. అక్కడ రిక్షా వాళ్ల దగ్గరనుంచి ప్రతి ఒక్కరితో మాట్లాడాను. వారి జీవనశైలి, వాళ్లు చేస్తున్న పనిలో వారిని ఇబ్బంది పెట్టే విషయాల గురించి తెలుసుకున్నా. ఆ పర్యటన నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది" అని మాధవన్ అన్నారు.



# స్ట్రాప్‌లెస్ డ్రెస్‌లో శ్రీలీల మెరుపులు.. ధనుష్ సినిమాలో లక్కీ ఛాన్స్!

టాలీవుడ్ 'డాన్సింగ్ క్వీన్' శ్రీలీల ప్రస్తుతం సోషల్ మీడియాలోనూ, సినీ ఇండస్ట్రీలోనూ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అవుతున్నారు. అటు తన గ్లామరస్ ఫొటోషూట్‌లతో కుర్రకారును ఆకట్టుకుంటోంది. ఇటు వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో కెరీర్‌లో దూసుకుపోతోంది. లేటెస్ట్ గా ఈ ముద్దుగుమ్మకు సంబంధించి రెండు ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

### 'డ్రామా'టిక్ లుక్‌తో మెరుపులు..

లేటెస్ట్ గా శ్రీలీల తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు నెటిజన్ల కళ్లు తిప్పుకోనివ్వడం లేదు. చెక్ ప్యాట్రన్‌తో రూపొందించిన స్ట్రాప్‌లెస్ డ్రెస్ ధరించి ఆమె ఒక విభిన్నమైన లుక్‌లో కనిపించింది బ్యూటీ. నడుము చుట్టూ విస్తరించే డ్రామాటిక్ డిజైన్ ఆమె అందాన్ని రెట్టింపు చేసింది. ఈ ఫొటోకు ఆమె "కొంచెం డ్రామా టిప్" అంటూ క్యాప్షన్ ఇచ్చి తన క్రియేటివ్ లుక్‌ను అభిమానులతో పంచుకున్నారు. నిమిషాల్లోనే ఈ పోస్ట్ వేలల్లో లైకులు, కామెంట్లతో వైరల్‌గా మారింది.

### ధనుష్ సినిమాలో ఛాన్స్..

శ్రీలీల కెరీర్‌లో మరో బిగ్ బ్రేక్ దక్కింది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సరసన ఆమె హీరోయిన్‌గా ఎంపికయ్యారు. ధనుష్ 55వ చిత్రంగా తెరకెక్కుతున్న 'ఐ55' లో శ్రీలీల నటిస్తున్నట్లు నిర్మాణ సంస్థ వండర్ బార్ ఫిలిమ్స్ అధికారికంగా ప్రకటించింది. 'అమరన్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన రాజకుమార్ పెరియసామి ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ రేసులో మొదట సాయి పల్లవి, మృణాల్ ఠాకూర్ వంటి పేర్లు వినిపించినప్పటికీ, చివరికి ఆ లక్కీ ఛాన్స్ శ్రీలీలనే వరించింది. ఈ ప్రకటన సందర్భంగా విడుదల చేసిన ఫొటోల్లో శ్రీలీల పాస్టల్ రంగు సూట్‌లో ఎంతో హుందాగా కనిపించారు. ధనుష్, సినిమా యూనిట్ ఆమెకు పూల బొకే ఇచ్చి గ్రాండ్‌గా వెల్‌కమ్ పలికారు. ధనుష్ పక్కన శ్రీలీల కెమిస్ట్రీ ఎలా ఉండబోతుందో అని ఫ్యాన్స్ ఇప్పుడే చర్చలు మొదలుపెట్టారు.

### అటు టాలీవుడ్.. ఇటు బాలీవుడ్!

కేవలం సౌత్ సినిమాలే కాదు, శ్రీలీల బాలీవుడ్ వైపు కూడా అడుగులు వేస్తున్నారు. సిద్ధార్థ్ మల్హోత్రా సరసన ఒక హిందీ చిత్రంలో నటిస్తున్నట్లు సమాచారం. తెలుగులో కూడా రవితేజ వంటి అగ్ర హీరోలతో సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా గడుపుతున్నారు. గ్లామర్, యాక్టింగ్ , డాన్స్‌తో ఆకట్టుకుంటున్న ఈ బ్యూటీ, రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# తొలిసారి దిల్ రాజ్ నిర్మాణంలో బాలయ్య..

## మలయాళ సెన్సేషన్ డైరెక్టర్‌తో క్రేజీ ప్రాజెక్ట్!



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ.. ఈ పేరు వింటేనే థియేటర్లలో పూనకాలు మొదలవుతాయి. 'అఖండ', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' వంటి హ్యాట్రిక్ విజయాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేశారు. అయితే గత ఏడాది డిసెంబర్ లో భారీ అంచనాలతో రిలీజ్ అయిన 'అఖండ 2' అభిమానులను కొంత నిరాశ పరిచింది. ఆశించిన స్థాయిలో అంచనాలను అందుకోలేకపోయింది. కానీ ఈ సారి పక్కా హీట్ కోసం రెడీ అయ్యారు బాలయ్య. ప్రస్తుతం ఆయన లైనప్‌లో ఉన్న ఒక క్రేజీ ప్రాజెక్ట్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అదే మలయాళ సెన్సేషనల్ డైరెక్టర్ హనీఫ్ అడెనితో బాలయ్య చేయబోయే సినిమా అని నెట్టింట ఒక వార్త హల్ చల్ చేస్తోంది.

### మాస్ ఎనర్జీకి కేరాఫ్ అడ్రస్

మలయాళంలో 'ది గ్రేట్ ఫాదర్', 'మిఖాయేల్' , ఇటీవల విడుదలైన వయొలెంట్ యాక్షన్ డ్రామా 'మార్కో' చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరుచుకున్నారు హనీఫ్ అడెని. ఆయన టేకింగ్ అంటేనే స్టైలిష్ యాక్షన్, రా అండ్ రస్టిక్ విజువల్స్. ఇప్పుడు ఈ యాక్షన్ మాస్టర్ బాలయ్య మాస్ ఇమేజ్‌ని మ్యాచ్ చేసేలా ఒక హై-వోల్టేజ్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని టాక్ వినిపిస్తోంది. ఇది ఒక పవర్‌ఫుల్ కాప్ డ్రామా అని, ఇందులో బాలయ్య మునుపెన్నడూ చూడని రీతిలో అత్యంత ఉగ్ర రూపంలో కనిపిస్తారని టాక్ వినిపిస్తోంది.

### తొలిసారి సెన్సేషనల్ కాంబో!

ఈ సినిమాకు సంబంధించి మరో విశేషం ఏమిటంటే, టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. దిల్ రాజు ఇప్పటికే హనీఫ్ అడెనితో ఒక ప్రాజెక్ట్ కమిట్ అయ్యారు. ఆ కథ బాలయ్యకు సరిగ్గా సరిపోతుందని భావించి ఆయనను సంప్రదించగా, బాలయ్య కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. దిల్ రాజు - బాలకృష్ణ కాంబినేషన్‌లో వస్తున్న మొదటి సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'అఖండ 2' తర్వాత తన నిజమైన రెండో ఇన్నింగ్స్ మొదలవుతుందని బాలకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. అయితే ఈ ప్రాజెక్టుపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సిఉంది.

### స్పీడ్ గా షూటింగ్!

మలయాళ దర్శకులు చాలా వేగంగా షూటింగ్ పూర్తి చేయడంలో దిట్టలు. హనీఫ్ అడెని కూడా అదే స్టైల్‌లో ఈ సినిమాను అతి తక్కువ సమయంలో పూర్తి చేసి, అత్యుత్తమ అవుట్‌పుట్ ఇచ్చే ప్లాన్‌లో ఉన్నారట. ప్రస్తుతం బాలయ్య తన 109వ సినిమా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో పూర్తి చేసిన వెంటనే, ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశం ఉంది. బాలయ్య మార్క్ డైలాగులు, హనీఫ్ అడెని మార్క్ యాక్షన్ తోడైతే బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయం అని అభిమానులు సంబరపడుతున్నారు.

# యల్ .బి.ఆర్.సి.ఇ అధ్యాపకుల మరియు విద్యార్థుల ప్రతిభ.



**మైలవరం ఫిబ్రవరి 4: జన సముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఐ.ఐ.టి లు మరియు ఐ.ఐ.యస్.సి కలసి యన్.పి.టి.ఇ.యల్ (ఎంపీ టి ఈ ఎల్) సంస్థ ను ప్రారంభించారు. దీని ద్వారా వారు ఆన్ లైన్ లో అనేక కోర్సులను (ఎం ఓ ఓ సి ఎస్ మిస్ యు ఓపెన్ ఆన్లైన్ కోర్స్ ప్రవేశ పెట్టినారు. ఆన్ లైన్ ద్వారా పరీక్ష లు నిర్వహిస్తూ ఉత్తీర్ణులకు ధ్రువ పత్రములు అంద చేయు చున్నారు. ఈ ధ్రువ పత్రములకు ఉద్యోగ సమయంలో ప్రాధాన్యత కల్పించడమైనది. దీని ద్వారా నాలెడ్జ్ మరియు నైపుణ్యంను వృద్ధి చేసుకొనవచ్చును.

యన్.పి.టి.ఇ.యల్ సంస్థ తో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వారు అవగాహన ఒప్పందం ను కుదుర్చుకొని, పరస్పరం మద్దతు చేసుకొనుచు వనరులను ఉపయోగించుకొని ఒకరి ద్వారా మరొకరు ఆయా కోర్సులలో నైపుణ్యంను పెంచుకోనుచున్నారు. యన్.పి.టి.ఇ.యల్ (ఎంపీ టి ఈ ఎల్) వారు 2025 అక్టోబర్ 25,26,27 వ తేదిలలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరిక్షలలో అధ్యాపకుల మరియు విద్యార్థుల ప్రతిభా పాటవాలకు గాను ఎల్బి ఆర్ సి ఈ ఎన్ పి టి ఎల్ లోకల్ చాప్టర్ కు యాక్టివ్ లోకల్ చాప్టర్ కు కు(ఆల్ ఇండియాలో 100 - 200 బ్యాండ్ లో) "ఏ" గ్రేడ్ యన్.పి.టి.ఇ .యల్ వారు ఇచ్చినారు. వివిధ విభాగముల అధ్యాపకులు మరియు విద్యార్థులు 1737 మంది ఉత్తీర్ణులై అందులో 13 మందికి టాపర్ లు గా, 12 మందికి (ఎలైట్ + గోల్డ్), 171 మందికి (ఎలైట్ + సిల్వర్ ), 832 మందికి (ఎలైట్), 722 మందికి ధ్రువ పత్రములు పొందినారు.

ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి , ప్రిన్సిపాల డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి డీన్స్, మరియు ఎల్బీ ఆర్ సి ఈ ఎన్ పి టి ఎల్ లోకల్ చాప్టర్ స్పోక్ జె.వి.పవన్ చంద్, ఈ.ఈ.ఈ, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అభినందించారు.

## జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టర్ ను సన్మానించిన మాచర్ల ఎమ్మార్వో కిరణ్ కుమార్, శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 4;**
పల్నాడు జిల్లా లోని మాచర్ల ఎస్సీ కుటుంబానికి చెందిన కందుకూరి హైమావతి (తండ్రి వీరాంజనేయులు, తల్లి లక్ష్మీనరసమ్మ) స్థానిక అలుగురాజుపల్లి న్యూటన్స్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతూ జాతీయస్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 21వ స్థానం సంపాదించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. నిరుపేద కుటుంబంలో జన్మించి మాచర్ల నూటన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతూ స్పోర్ట్స్ లో అనగా ఒలింపిక్స్ లో పాల్గొనటమే తన లక్ష్యంగా కృషి చేస్తూ వెయిట్ లిఫ్టింగ్ లో స్టేట్ జూనియర్లో సిల్వర్, స్టేట్ సీనియర్లో గోల్డ్, ఇంటర్ యూనివర్సిటీ సౌత్ వెస్ట్ జోన్ లో బ్రాంజ్, ఇటీవల రీసెంట్ గా అనగా 27.01.2026 న జాతీయ స్థాయిలో పంజాబ్ లోని చండీఘర్ లో జరిగిన పోటీలలో 21వ స్థానం సంపాదించినట్లు తెలిపారు. ఎప్పటికైనా నా లక్ష్యం ఒలంపిక్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పథకం సాధించాలని లక్ష్యంతో కృషి చేస్తానని తెలిపింది. ఒలింపిక్స్ లో పాల్గొనాలంటే హైదరాబాదులో కొన్ని రోజులు కోచింగ్ తీసుకోవాలని కోచింగ్ తీసు కొనుటకు తమ దగ్గర తగిన స్తోమత లేదని ,ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని కాబట్టి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి కోచింగ్కు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని పై అధికారులకు దృష్టికి తీసుకెళ్లి గవర్నమెంట్ పరంగా ఆమెకు ఏమైనా సహాయం చేసే అవకాశాలు ఉంటే నా వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. అనంతరం తాసిల్దార్ కిరణ్ కుమార్, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి కందుకూర్ హేమావతి ని ఘనంగా సన్మానించారు.

## జాతీయ లోక్ అదాలత్ గురించి ఈ నెల 14న జరుగనున్న సమావేశం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 4;**
ఫిబ్రవరి 4 న అనగా బుధవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని మాచర్ల ప్రధాన సివిల్ జడ్జి హాలు నందు, మండల న్యాయ సేవా కమిటీ ఛైర్మన్ అయినటువంటి ఎస్. శ్రీనివాస కళ్యాణ్ మాచర్ల న్యాయవాదులతో మార్చి 14, 2026 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ గురించి సమావేశం కావడం జరిగింది.

ఈ సమావేశంలో మార్చి 14 2026 న జరగనున్నటువంటి జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించడానికి భారతదేశం సభ్యులందరూ సహకరించవలసినదిగా మండల న్యాయ సేవా కమిటీ ఛైర్మన్ మరియు ప్రధాన సివిల్ జడ్జ్ అయినటువంటి శ్రీ శ్రీనివాస్ కళ్యాణ్ కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.రమేష్ బాబు, శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాదులు రంగారావు, సత్యనారాయణ రెడ్డి ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రపంచ కప్ పోటీల పతాక విజేత హనీత్ నాగ్ గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం






**కృష్ణాజిల్లా:గన్నవరంగన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**
ఢిల్లీ లో ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 3 వ తేదీ వరకు జవహర్ లాల్ నెహ్రూ క్రీడాప్రాంగణంలో నిర్వహించిన రెండవ షూటింగ్ బాల్ ప్రపంచ కప్ పోటీలలో రజత పతకం సాధించిన విజయవాడ వాసి హనీత్ నాగ్ కి బుధవారం గన్నవరం విమానాశ్రయంలో గన్నవరం వీఆర్ఓ రాకీబ్, పెద్దలు చైతన్య, సుధీర్, దావీదు,రెమల్లి రాజేష్ , సి.హెచ్.వెంకటేశ్వరావు,సాయి బాబు, పాపట్ల రవి , సీనియర్ క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హనీత్ మీడియాతో మాట్లాతూ తాను గత 8 సంవత్సరాలనుండి నుండి షూటింగ్ బాల్ క్రీడను శిక్షకులు విజయ్ గోగులమూడి వద్ద శిక్షణ పొడుతూ శిక్షణ మాత్రమే కాకుండా పోటీలలో ఆర్థికంగా, మనో దైర్యంగా అన్ని అన్నివిధాలా సహకరించరన అన్నారు. అనంతరం హనీత్ కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, సంఘం సభ్యులకి, క్రీడాకారులకు, మీడియా వారికీ , పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొలుసు మోహన్ యాదవ్ నియామకం


Yuvajana Sramika Rythu Congress Party
తేది:03.2.2026
పత్రికా ప్రకటన

| S.No. | NAME | ASSEMBLY CONSTITUENCY | DISTRICT |
|---|---|---|---|
| STATE EXECUTIVE COUNCIL (SEC) MEMBERS | | | |
| 1 | Penumatsa Subbaraju | Tanuku | West Godavari |
| 2 | Thoram Surya Bhaskar Rao | P. Gannavaram | Dr. BR Ambedkar Konaseema |
| STATE SECRETARY (CENTRAL OFFICE) | | | |
| 1 | Jeenu Mahesh Babu | Jaggampeta | Kakinada |
| STATE SECRETARY (AFFILIATED WINGS) | | | |
| | Kolusu Mohan Yadav | Gannavaram | Krishna |
| STATE SECRETARY (PARLIAMENT) | | | |
| 1 | Bolla Venkateswara Rao (B.V.R. Chowdary) | Chinthalapudi | Eluru |

- పార్టీ కేంద్ర కార్యాలయం



**గన్నవరం, జనసముద్రం ప్రతినిధి సురేష్ ఫిబ్రవరి4:**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ రాష్ట్ర కమిటీలో నూతన నియామకాలు చేపట్టారు. ఇందులో భాగంగా గన్నవరం నియోజకవర్గానికి చెందిన కీలక నాయకుడు కొలుసు మోహన్ యాదవ్ ను పార్టీ "రాష్ట్ర కార్యదర్శి (అనుబంధ విభాగాలు)" గా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.
పార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణ గల నాయకుడిగా మెలుగుతూ, గన్నవరం నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి మోహన్ యాదవ్ చేసిన కృషిని అధిష్టానం గుర్తించింది. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల సమస్యలపై పోరాడటంలో, అనుబంధ విభాగాల సమన్వయంలో ఆయన చూపిన చొరవకు గుర్తింపుగా ఈ రాష్ట్ర స్థాయి పదవిని కేటాయించారు.

**జగన్ ఆశయ సాధనే లక్ష్యం కొలుసు మోహన్ యాదవ్:**
తన నియామకంపై కొలుసు మోహన్ యాదవ్ స్పందిస్తూ.. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అనుబంధ విభాగాలైన యువజన, విద్యార్థి, కార్మిక విభాగాలను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేస్తామని, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

**హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు:**
మోహన్ యాదవ్ నియామకం పట్ల కృష్ణా జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. గన్నవరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఈ నియామకంతో పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొందని, రానున్న రోజుల్లో పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి వైసీపీ ఇన్చార్జ్వడ్డి రఘురామ్ నాయుడు"





**తాడేపల్లిగూడెం (జన సముద్రం న్యూస్ ప్రతినిధి) :**
నెయ్యి కల్తీ అంశంపై, సిట్ (SIT) చార్జ్‌షీట్‌కు విరుద్ధంగా, వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వై.వి. సుబ్బా రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోలతో తప్పుడు అపవాదులు కలిగిన పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజల్లో శాంతిభద్రతలకు భంగం కలిగే విధంగా వాటిని సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తొలుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. అనంతరం పట్టణ ఇంచార్జి సీఐ బి.బి.రవికుమార్ కు ఫిర్యాదు అందచేశారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయన్నారు. తిరుపతి లడ్డులో కల్తీ ఉందని ఎవరు నిర్ధారించకుండానే విషప్రచారం చేయడమెంటన్నారు. కూటమి నేతలు శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా దాడులు చేయడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి భక్తులు మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తిస్తున్న తీరు అమానుషమన్నారు.ఆ భగవంతుడు అన్ని చూస్తున్నారని,. చేసిన ప్రతిదానికి ఆ దేవుడు చూస్తూ ఊరుకోరన్నారు. వెజిటబుల్ ఆయిల్ కలిస్తే దానిని పంది కొవ్వు అనడం ఎంత దారుణమన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఇచ్చిన రిపోర్టు కూడా నమ్మకుండా ఇంకా నీచరాజకీయలు చేయడం తగదన్నారు. ఇష్టమొచ్చినట్లు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులు చేయడం ఏంటని, అసలు ప్రజాస్వామ్యం అనేదే ఉందా అని ప్రశ్నించారు. ఆనాడు చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి ని ఎన్ని దారుణమైన మాటలు అన్నారు దానికి ఎప్పుడైనా వారిని క్షమించమని అడిగారా? అని ప్రశ్నించారు. తప్పు చేసిన వారు ఎవరైనా కూడా ఆ వెంకటేశ్వర స్వామి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిని వెంటనే గుర్తించి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మాచర్ల లో అప్పు ఎగవేతల మాయాజాలం కోర్టులు, అసత్య ఫిర్యాదులే ఆయుధాలా!!! మాచర్ల ప్రాంతంలో అప్పు తీసుకుని ఎగవేసే ఘటనలు సర్వసాధారణంగా మారుతున్నాయి

**- అవసరాల పేరుతో అప్పులు తీసుకుని, చెల్లించే దశలో తప్పించుకునే ప్రయత్నాలు**
**- కోర్టులు, అసత్య ఫిర్యాదులను ఆశ్రయించి అప్పు ఇచ్చిన వారినే బెదిరిస్తున్నారని ఆరోపణలు**
**- అప్పు అడిగితే తామే ముందుగా అసత్య ఫిర్యాదు చేయడం**
**- కోర్టుల ద్వారా ఐపీ/లీగల్ నోటీసులు పంపి ఒత్తిడి తేవడం**
**- ఈ విధంగా రుణమాఫీ చేసుకున్నట్లుగా పరిస్థితులు సృష్టించడం**
**- అప్పు ఎగవేసిన డబ్బులతోనే కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తున్న ఘటనలు**
**- ఒకవైపు అప్పు ఇచ్చిన వారు కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా కుంగిపోవడం, మరోవైపు అప్పు ఎగవేతదారులు నిర్భయంగా వ్యాపారాలు సాగించడం**
**- న్యాయవ్యవస్థనే దుర్వినియోగం చేస్తున్నారని పట్టణవాసులు ఆగ్రహం**
**-నిజాయితీగా అప్పులు తీర్చే వారిపైనా అనుమానం పెరుగుతోందని ఆవేదన**
**- తప్పుడు కేసులు, బెదిరింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**




**జనసముద్రంన్యూస్, మాచర్ల పట్టణం, ఫిబ్రవరి 4 ;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో గత కొన్ని రోజులుగా అప్పు తీసుకుని చెల్లించకుండా తప్పించుకునే కొత్త ట్రెండు కలకలం రేపుతుంది. ఋణమాఫీ చేసుకోవడానికి తప్పుడు ఫిర్యాదులు, ఐపీ నోటీసులు పంపిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.అప్పు అడిగిన వారిపైనే తప్పుడు కేసులు, నోటీసులు పంపిస్తూ బెదిరింపులకు పాల్పడటం ఎంతవరకు సమంజసం? ఋణమాఫీ కోసం చట్టాన్ని దుర్వినియోగం చేయడం నేరం కాదా? న్యాయం బాధితుడి వైపు ఉండాలాడ లేక మోసగాడికి రక్షణ కవచంగా మారాలా?
ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఇక అధికారులదే. లేకపోతే రేపు అప్పు ఇచ్చినవాడు నేరస్తుడు ఎగవేసినవాడే చట్టబద్ధుడు అన్న పరిస్థితి రావడం ఖాయం.అప్పు ఇచ్చిన వారు డబ్బులు అడిగితే, తామే ముందుగా తప్పుడు ఫిర్యాదులు చేయడం, కోర్టుల్లో నోటీసులు (లీగల్ నోటీసులు / ఐపీ నోటీసులు) పంపించడం ద్వారా అప్పు ఇచ్చిన వారిపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ విధంగా ఋణమాఫీ లాంటి పరిస్థితులు సృష్టించుకుని అప్పును ఎగవేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధితులు వాపోతున్నారు.
అప్పు ఎగవేతదారులు నిర్భయంగా వ్యాపారాలు సాగించడం స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది.
ఈ తరహా ఘటనల వల్ల నిజాయితీగా అప్పులు తీర్చే వారిపైనా అనుమానం పెరుగుతోందని, అవసరంలో ఉన్నవారికి అప్పు ఇవ్వాలంటే ప్రజలు భయపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఫలితంగా సమాజంలో నమ్మకం పూర్తిగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తమవుతోంది.
న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేస్తూ అప్పు ఎగవేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తప్పుడు కేసులు, బెదిరింపులపై అధికారులు గట్టి నిఘా పెట్టాలని అప్పు బాధితులు డిమాండ్ చేస్తున్నారు.అప్పు తీసుకుని చెల్లిస్తామన్న మాటఉ తర్వాత కనిపించకుండా మాయం
అవసరాల పేరుతో అప్పులు తీసుకుని, గడువు వచ్చిన తర్వాత చెల్లించకుండా తప్పించుకునే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. పరిచయం, స్నేహం, బంధుత్వాన్ని నమ్మి అప్పులు ఇచ్చిన వారు చివరికి నష్టపోయే పరిస్థితి మాచర్ల పట్టణంలో ఏర్పడుతోంది.
కొంతమంది అప్పు తీసుకున్న తర్వాత ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేయడం, నివాసం మార్చడం, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం ద్వారా అప్పును ఎగ్గొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో అప్పు ఇచ్చిన వారు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. అప్పు తిరిగి రావాలంటే పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.
ఇలాంటి ఘటనల వల్ల నిజాయితీగా అప్పులు తీర్చే వారికి. అవసరంలోఅప్పులు ఇవ్వడానికి ప్రజలు వెనుకాడుతున్నారు. ఇది సమాజంలో నమ్మకాన్ని దెబ్బతీస్తోందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.
అప్పు తీసుకుని ఉద్దేశపూర్వకంగా ఎగ్గొట్టే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో అప్పులు ఇచ్చే సమయంలో సరైన లిఖితపూర్వక ఒప్పందాలు ఉండేలా అవగాహన కల్పించాలని పలువురు సూచిస్తున్నారు.
నమ్మకంతో ఇచ్చిన అప్పు తిరిగి రాక ఇబ్బందులు పడుతున్నవారు న్యాయం కోసం ప్రభుత్వ జోక్యం కోరుచున్నారు.

## ఫిబ్రవరి 12వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి :

**ఏ ఐ టి యుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, సిపి ఐ.ఏరియా కార్యదర్శి కామ్రేడ్ సత్యనారాయణ రాజు పిలుపు**







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఫిబ్రవరి 4;**
పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని చిత్రాలయ సెంటర్ వద్ద ఉప్పలపాటి రంగయ్య, సత్యనారాయణ రాజు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా సారథి సారధ్యంలో జరగబోయే ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు సంఘాలు కార్మిక సంఘాలు చేపట్టినటువంటి ఈ సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, లేబర్ కోర్స్ ని రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కే చిన్న జాను సైదా, సిపిఐ మండల కార్యదర్శి దొడ్డ అంజిరెడ్డి, రైతు సంఘం నాయకులు నాగేశ్వరావు ఏఐటీయూసీ నాయకులు సాంసంగ్ వెంకయ్య, కొవ్వూరు బాబు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువలను అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే బొలిశెట్టి. పెంటపాడు




**పెంటపాడు (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**
పెంటపాడు మండలంలో పంట కాలువలు,మురుగు బోదెలను ప్రత్యేక కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. పెంటపాడు మండలం, కోరుమిల్లి గ్రామంలో బుధవారం మనకోసం మన ఎమ్మెల్యే కార్యక్రమంలో బసవతారకం ఉచిత క్యాన్సర్ చికిత్స శిబిరాన్ని సందర్శించారు. మీ భూమి మనభూమి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ప్రజాసమస్యల పరిష్కార వేదిక లో పాల్గొన్నారు. పట్టాదారు పాసు బుక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట కాలువలు అభివృద్ధికి సహకరించాలని అన్నారు ఆక్రమణలను తొలగించి సాగునీరు అందించేందుకు, మురుగునీరు ప్రవహించేందుకు పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు. కోరుమిల్లి గ్రామంలో 14 సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని,వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని అన్నారు. గ్రామంలో సిసి డ్రైను మంజూరు చేసామని పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మైక్రో ఫిల్టర్ మంజూరు చేస్తామన్నారు పొంత రోడ్డు నిర్మిస్తామని తెలియజేశారు. గత ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు.సకాలంలో ఎరువులు లేక, పండిన పంటకు అమ్ముకునే అవకాశం లేక ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం ఆ ఇబ్బందులను తొలగించామని అన్నారు. గ్రామంలో కొందరు వైసిపి వ్యక్తులు గ్రామ పెద్దలకు,అభివృద్ధికి సహకరించకుండా అడ్డగోలుగా ప్రవర్తించటం తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుమిల్లి సర్పంచ్ భాస్కరరావు, పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్ల బాబి, పెంటపాడు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ప్రసాద్, పెంటపాడు తెలుగుదేశం మండల అధ్యక్షులు, కిలపతి వెంకటరావు, బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మండల ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి, పెంటపాడు మండల అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విప్, వినుకొండ టీడీపీ ఎమ్మెల్యే కు ఏపీయూడబ్ల్యూజే 2026 డైరీ అందజేత




**జనసముద్రంన్యూస్, జనవరి 4;**
పల్నాడు జిల్లా వినుకొండ టీడీపీ ఎమ్మెల్యే జీవి ఆంజినేయులు కు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ 2026 డైరీ ని రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ వలి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రసాద్, జర్నలిస్ట్ హరీష్, నరసరావుపేటమీడియాప్రతినిధులుతదితరులు కలిసి అందజేశారు.

## భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) పల్నాడు జిల్లా కన్వీనర్‌గా గుండాల సైదులు నియామకం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నరసరావుపేట, జనవరి 4;**
భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) పల్నాడు జిల్లా కన్వీనర్‌గా గుండాల సైదులు ను నియమించారు.
పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, క్షేత్రస్థాయిలో ప్రజలతో ఆయనకున్న సంబంధాలను గుర్తించిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఈ కీలక బాధ్యతను అప్పగించారు.
ఈ నియామకం పట్ల గుండాల సైదులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కన్వీనర్‌గా తనకు బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధినేత రామచంద్రయాదవ్ కి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అధినేత తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పల్నాడు జిల్లాలో బిసివై పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. జిల్లాలోని ప్రజా సమస్యల పై, ముఖ్యంగా మిర్చి రైతులు, కౌలు రైతుల సమస్యల పై పోరాడుతూ, పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## టిడిపి మాజీ నాయకుడు మామిడి శ్రీనివాసులు పార్థివ దేహానికి రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఘన నివాళి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 4:**
ఒంటిమిట్ట మండల మాజీ టిడిపి నాయకుడు చిన్న కొత్తపల్లికి చెందిన మామిడి శ్రీనివాసులు పార్థివ దేహాన్ని రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి బుధవారం సందర్శించి పూలమాలవేసిఘన నివాళి అర్పించారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీనివాసులు రాజకీయంగా కాకుండా అందరితో సత్సంబంధాలు కలిగిన మంచి గుణం కలిగిన నేత అన్నారు. శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు శివారెడ్డి, రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు బొబ్బిలి రాయుడు, కట్టా సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ సీనియర్ నాయకులు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మామిడి శ్రీనివాసులు పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి4:**
రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం చిన్నకొత్తపల్లి గ్రామనివాసి టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు "మామిడి శ్రీనివాసులు" ఆకస్మికంగా మృతి చెందగా బుధవారం వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ మామిడి శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. శ్రీనివాసులు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 44 కార్మికుల చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించే హక్కు మోడీకి ఎవరు ఇచ్చారు సిఐటియు నాయకులు రంగారావు"

**పెంటపాడు (జనసముద్రం న్యూస్ ప్రతినిధి ):**
కార్మికులు ప్రాణం త్యాగం చేసి సాధించుకున్న 44 కార్మికులు చట్టాలను నాలుగు కోడులుగా విభజించి హక్కు మోడీ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని పెంటపాడు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 వ తేదీన జరిగే సమ్మెకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేసి సమ్మెను జయప్రదం చేయాలని 11 జాతీయ కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఫెడరేషన్లు రైతులు, కౌలు రైతులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, చిర్ల పుల్లారెడ్డి, దూలం ప్రసాద్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లు 2025 నవంబర్ 21 వ తేదీ నుండి రాష్ట్రాల్లో అమలు చేయాలని జీవో ఇచ్చిందని ఈ జీవో కి కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకించాయని మన రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధంగా ఉందదని కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా ఫిబ్రవరి 12 వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక



సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు హక్కుగా కార్మికుల పొందే సౌకర్యాలు 2025 నవంబర్ 21 వ తేదీ నుండి యజమానుల ధాతృత్వంపై ఆధారపడేలా కేంద్రంలోని
మోడీప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లును అమలులోకి తీసుకొచ్చిందని విమర్శించారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి కార్పొరేట్ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన, వైఎస్ఆర్ సిపి పార్టీల ఎంపీలు పార్లమెంటులో ఆమోదం తెలిపిన విషయాన్ని కార్మికులు గుర్తు పెట్టుకొవాలన్నారు. ఈ లేబర్ కోడ్ ల వలన కార్మికుల వేతనాలు తగ్గుతాయని, మార్కెట్లు మరింత కుదేలవుతాయని, అలా కాకుండా ఉండాలంటే కార్మికులు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు పెంటపాడు మండలం లో ఉన్న కిరాణావర్తన సంఘం బ్యాంకు ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు చిరు వ్యాపారులు స్వచ్ఛంద సంస్థలు విద్యార్థి సంఘాలు వ్యవసాయ కార్మికులు రైతులు కౌలు రైతులు. ఈ సమ్మెలో పాల్గొవాలని. సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఇప్పుడు సమ్మె చేయకపోతే,మరెప్పటికీ సమ్మె చేయనివ్వరని,ఇది చావో రేవో తేల్చుకోవాల్సిన పరిస్థితిని కార్మికులకు మోడీ ప్రభుత్వం కల్పించిందని.తెలిపారు.విస్తృతంగా సమ్మె డిమాండ్లపై కార్మికుల నివాస ప్రాంతాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఫిబ్రవరి 12 వ తేదీన జరిగే సమ్మెలో కార్మిక లోకం పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాలకు హెచ్చరికగా విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పెనగంటి దుర్గా, జి ఆదినారాయణ,కె కృష్ణ, రుద్ర వేణు,బేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కడితి దేవుడు,బొట్ట త్రిమూర్తులు, శివ. తదితర కార్మికులు పాల్గొన్నారు.

## కారంపూడి ఎంపీపీ పదవి టీడిపి కైవసం

## ఎంపీపీ అభ్యర్థి గా టీడీపీ కి చెందిన బొల్లినేడి కనకదుర్గ శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఫిబ్రవరి 4;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి మండల పరిషత్ కార్యాలయంలో పల్నాడు జిల్లా ఇండస్ట్రీ ఎడి, ఎన్నికల ఆఫీసర్ నవీన్ కుమార్ ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. కారంపూడి ఎంపీపీ గా టీడీపీ పార్టీకి చెందిన అభ్యర్థి బొల్లినేడి కనకదుర్గ,శ్రీనివాసరావు ను ఎంపీటీసీ సభ్యులు ఏకిగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కారంపూడి పట్టణం లోని ఎంపీపీ కార్యాలయంలో పటిష్ట బందోబస్తు, ఉత్కంఠ మధ్య ఎన్నిక కొనసాగింది. కూటమి శ్రేణులు దగ్గరుండి బొల్లినేడి కనకదుర్గ, శ్రీనివాసరావు నామినేషన్ వేయించారు .గడువు సమయంలో ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో బొల్లినేడి కనకదుర్గ శ్రీనివాసరావు ను 11 మంది ఎంపీటీసీ సభ్యులు మద్దతు ఇవ్వడంతో గాదేవారిపల్లె ఎంపీటీసీ సైదా రెడ్డి బలపర్చడంతో ఎన్నికల అధికారి వారిని నూతన



కారంపూడి మండల ఎంపీపీగా ప్రకటించారు. ఎన్నికల అధికారి నవీన్ కుమార్ చేతుల మీదుగా ఎన్నిక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, మునుగోటి సత్యం, గోళ్ళ.సురేష్ యాదవ్, చప్పిడి రాము, ఉన్నం లక్ష్మీనారాయణ, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, చావా వీరాంజనేయులు, నాగవరపు రామకృష్ణ, బాలు నాయక్, బొమ్మెన శేషగిరి ,





దోర్నాల బ్రహ్మారెడ్డి, మాదల శ్రీహరి, తదితర కూటమి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## "పెండింగ్ క్లెయిముల పరిష్కారం కోసం భవననిర్మాణ కార్మిక నేతల పోరాటం చేయాలి"

**తాడేపల్లిగూడెం (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**
భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిముల పరిష్కారం కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని పలువురు భవన నిర్మాణ కార్మికనేతలు పిలుపు ఇచ్చారు.
ఎఐటియుసి అనుబంధ ఏరియా తాపీ, వడ్రంగి, సెంటరింగ్ , రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం బుధవారం సిపాయిపేట లోని భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో జరిగింది.
యూనియన్ అధ్యక్షుడు దువ్వా శ్రీను అధ్యక్షత వహించారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి సోమసుందర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇంతవరకూ కార్మిక సమస్యలు ప్రభుత్వ అజెండాలోకి రాకపోవడం అన్యాయమని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నదని, అధికారుల తప్పుడు సలహాలు వింటే కూటమి ప్రభుత్వం కూడా కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని సోమసుందర్ హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ఇతర పథకాలకు మళ్లించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తే కార్మికులు ప్రతిఘటిస్తారని హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు లలో గత ఐదేళ్లుగా పెండింగులో ఉన్న క్లెయిములను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 23 వ తేదీన విజయవాడలో జరపతలపెట్టిన భారీ ప్రదర్శనలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.
ఎఐటియుసి ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 12 న జాతీయ స్థాయిలో తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఎఐటియుసి చేస్తున్న పోరాటాల్లో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.
సంఘం అధ్యక్షుడు దువ్వా శ్రీను మాట్లాడుతూ గత రెండేళ్లుగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు సాగించామని అన్నారు. కార్మికులు సభ్యత్వాలు చెల్లించడంతో పాటు యూనియన్ ఇచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. కార్మికులు తమ కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాద బీమా పథకాల్లో చేరాలని కోరారు. యూనియన్ సీనియర్ నాయకులు పాలూరి లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం , కార్మిక సంక్షేమం కోసం యూనియన్ పోరాడుతున్నదని సంఘాన్ని బలోపేతం చేసుకుంటే సమస్యలు పరిష్కారం కాగలవని అన్నారు.
యూనియన్‌జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ కార్మికులకు అనుకోని ఆపదలు జరిగిన సందర్భాల్లో సంఘం వారికి అండగా ఉంటున్నదని అన్నారు. కార్మికులకు కొన్ని సమస్యలు ఎదురయ్యాయని ఐక్యతతో పోరాడిన సందర్భాల్లో మంచి ఫలితాలు సాధించామని అన్నారు. వెల్ఫేర్ బోర్డులో సభ్యుల నమోదుకు యూనియన్ నిత్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. క్లెయిమ్ ల సమస్యపై పోరాటానికి కార్మికులు సిద్ధం కావాలని కోరారు. గత రెండేళ్లుగా యూనియన్ నిర్వహించిన కార్యకలాపాలపై కార్యదర్శి అత్తిలి బాబీ మాట్లాడారు. జమా ఖర్చుల వివరాలను కోశాధికారి కోడె సాయిబాలాజీ తెలిపారు.
ఎఐటియుసి ఏరియా కార్యదర్శి మందలపర్తి హరీష్, యూనియన్ గౌరవాధ్యక్షులు బోడపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా నాయకులు మెండెం జేమ్స్ , తదితరులు మాట్లాడారు.
దాదాపు మూడువందల మంది కార్మికులు సమావేశానికి హాజరయ్యారు.
అంకం భాస్కరరావు గౌరవాధ్యక్షునిగా,
పడాల శ్రీనివాస్ అధ్యక్షునిగా, పంతం రామకృష్ణ కార్యదర్శిగా, కోడె సాయిబాలాజీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, మాదు శ్రీనివాస్ కోశాధికారిగా మరో ముప్పై ఐదు మందితో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. కార్మికుల రోజువారీ కూలీ రేట్లను పెంచాలని సమావేశం నిర్ణయించింది. రేట్ల పెంపుదల మార్చి 2 వ తేదీ నుంచి అమలు లోకి వస్తుందని నూతన అధ్యక్షుడు అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ ప్రకటించారు.
యూనియన్ సీనియర్ నాయకులు అడపా సుబ్బారావు, బోడపాటి కృష్ణ, రెడ్డి మురళీకృష్ణ, రౌతు శ్రీనివాసరావు, పులపా నాగేశ్వరరావు, పెరికె శివరామ కృష్ణ, కాకర్ల రాంబాబు, చల్లా శ్రీనివాస్, సనమండ్ర విజయ్, దూలం ఆనంద్, రెడ్డి శ్రీనివాస్, ఎ.నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## విద్య మనిషి అభివృద్ధికి సోపానం. అని చెప్పిన ఉడత లక్ష్మీనారాయణ.

**మైలవరం ఫిబ్రవరి 4: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని శ్రీ లీలావతి హైస్కూల్లో బుధవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి -1 బండి రాజుగారు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మనిషి ఎదగాలి అంటే విద్య అనేది మనిషి అభివృద్ధికి తోడ్పడుతుంది అని చెప్పారు ఆయన విద్యార్థులను ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు అన్నారు అందుకు ముందు ఆయన పత్తి తరగతి గదిని సందర్శించి విద్యార్థుల విద్యా స్థితిని చూసి చాలా సంతృప్తి వెల్లడి చేశారు అంతేకాకుండా పాఠశాలకు సంబంధించిన రికార్డులను



పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ పాఠశాల కార్యదర్శి రాధాకుమారి.



తోటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాన యులు, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# కలెక్టర్ సారూ.. అర్ధరాత్రి బయటకు పొమ్మంటే ఎక్కడికెళ్లాలి.?

- ఆసుపత్రిలో రోగుల అటెండర్ లను పడుకొనివ్వడం లేదు.
- బయటకు వెళ్లాలని ఓ హెడ్ నర్స్ గెంటిపిస్తోంది..
- పాకెట్లో పైసా లేనోళ్లు ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకువస్తే ఇలానా ఏడిపించేది..?
- ఇది ధర్మాసుపత్రా లేక అధర్మ ఆసుపత్రి..? మీరే చెప్పండి సారు.





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 04 ఫిబ్రవరి :**
అన్నమయ్య జిల్లా, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి వేళ రోగుల అటెండర్లు ఎవరూ పడుకో కూడదని బయటకు డ్యూటీ హెడ్ నర్స్ గెంటేస్తోందని రోగుల అటెండర్లు కన్నీటి పర్యంతం అయ్యారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ మండలాల నుంచి ప్రసవ నొప్పులతో బాధపడుతున్న మహిళలు మంగళవారం వైద్యం పొందేందుకు వచ్చారు. వార్డుల్లో మహిళలను అడ్మిట్ చేసుకుని వారి అటెండ్లను ఆసుపత్రి వరండాలో పడుకుంటే ఇక్కడ పడుకోవద్దని రాత్రి 11 గంటలకు బయటకు గెంటేయడంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. గత నెల ఓమహిళను ఆసుపత్రి వరండాలో పడుకొనేకుండా బయటకు గెంటేయడంతో ఆమె ఆరు బయట పడుకుని చలికి తట్టుకోలేక ప్రాణాలు విడచిన ఘటన జరిగి నెల కూడా తిరగకే మళ్ళీ జిల్లా ఆస్పత్రిలో అటెండర్లు పడుకో కూడదని హెడ్ నర్స్ మంగళవారం రాత్రి హుకుం జరిచేయడం వివాదానికి దారి తీసింది... ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ స్పందించి అమాయకుల ప్రణాలతో చెలగాటం ఆడుతున్న హెడ్ నర్స్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

# రైతులకు ఉద్యానవన పంటలపై అవగాహన పెంచి రైతులు వాటి వైపు మొగ్గు చూపేలా చర్యలు చేపట్టాలి.

- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరగాలి.....
- రైతన్న మీకోసం కార్యక్రమంతో పాడిపశువుల రైతులను సమన్వయం చేసి ఆర్థిక అభివృద్ధిని సాధించాలి....
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 04 ఫిబ్రవరి:**
రైతులకు ఉద్యానవన పంటలపై అవగాహన పెంచి రైతులను ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపేలా చర్యలు చేపట్టాలని, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరగాలని, రైతన్న మీకోసం కార్యక్రమంతో పాడిపడి పాడి పశువుల రైతులను సమన్వయం చేసి ఆర్చిక అభివృద్ధిని సాధించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.
మంగళవారం సాయంత్రశీ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సూక్ష్మ నీటిపారుదల శాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధకం, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఆయా శాఖల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ సమీక్షిస్తూ ఈ-క్రాప్ బుకింగ్ పై జిల్లాలోని అన్ని మండలాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. సి సి ఆర్ సి కార్డులకు సంబంధించి 100 కంటే తక్కువగా రిజిస్టర్ చేసిన మండలాలు వెంటనే ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని, రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకొని ఈ విషయంపై
ఎప్పటికప్పుడుసమీక్షించిపురోగతినిసాధించాలన్నారు . భూ నాణ్యత పరీక్షలను అన్ని మండలాలలో ప్రారంభించి లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు.
జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా పై సమీక్షించగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దీనిపై కలెక్టర్కు వివరిస్తూ అన్నమయ్య జిల్లాలో 1900 ఎంటిఎస్ యూనిట్ల యూరియా అందుబాటులో ఉందని, మరో 2000 ఎంటిఎస్ యూనిట్ల యూరియా జిల్లాకు రానుందని పేర్కొన్నారు. జిల్లాలో ఏరియా కొరత ఎట్టి పరిస్థితుల్లో రాకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విత్తనాల పంపిణీ పై సమీక్షించగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జిల్లా కలెక్టర్కు వివరిస్తూ అన్నమయ్య జిల్లాలో రవి సీజన్ కు సంబంధించి వేరుశనగ మరియు ఉలవల విత్తనాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వేరుశెనగ పంటకు కావలసిన విత్తనాల పంపిణీ త్వరలో పూర్తవుతుందని తెలిపారు. జలధార ప్రాజెక్టు అమలవుతున్న కారణంగా అన్నమయ్య జిల్లాలో రబీ సీజన్లో 100% వ్యవసాయ భూమి సాగులోకి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను వరి పంట నుండి ఉద్యాన పంటలు పైపు మళ్ళించాలని దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. విత్తనాలు ఎరువుల నాణ్యతలో ఎక్కడ రాజీ ఉండరాదని ఆదేశించారు. పిఎం కిసాన్ కార్యక్రమంలో రైతులు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, డ్రోన్ల వినియోగాన్ని వ్యవసాయంలో పెంచే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
ఉద్యానవన శాఖపై సమీక్షిస్తూ జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని అమలు చేయాలన్నారు. రాయలసీమ ప్రాజెక్టు పై జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల ను దృష్టిలో పెట్టుకొని కార్యాచరణను తయారు చేయాలన్నారు. జిల్లాలోని ఉద్యానవన శాఖకు సంబంధించిన అధికారులు మరియు సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు.
సూక్ష్మ నీటిపారుదల శాఖపై సమీక్షిస్తూ 2025-26వ సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని సూక్ష్మ నీటిపారుదల రిజిస్ట్రేషన్ లను పెంచాలని ఆదేశించారు. మండలం వారీగా నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షించి ప్రతి మండలము 100% లక్ష్యాలని చేరుకోవాలని ఆదేశించారు.
పశుసంవర్ధక శాఖ పై సమీక్షిస్తూ జిల్లాలో వ్యాధి నివారణ టీకాలు మరియు పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. జిల్లాలో ఉన్న పాడి పశువులకు భీమా సదుపాయాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న పాల యూనిట్లను పెంచి పాడిపశువుల రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నారు. రైతన్న మీకోసంకార్యక్రమంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు సరిపడా నగదును సమకూర్చి పాడిపశువుల యూనిట్లను కొనుక్కునేలా సదుపాయాన్ని అందించాలని పిడి డిఆర్డిఏని ఆదేశించారు
మార్కెటింగ్ శాఖపై సమీక్షిస్తూ గుర్రంకొండ మరియు మదనపల్లి మార్కెట్ యార్డులలో టమాట రేటు రైతులకు గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రాజమండ్రిలో పులి కలకలం: ప్రభుత్వ వైఫల్యంపై మార్గాని భరత్ ధ్వజం

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
గత వారం రోజులుగా తూర్పుగోదావరి జిల్లాలో సంచరిస్తున్న పులి, ప్రస్తుతం రాజమండ్రి నగరానికి అతి సమీపంలోని అక్కమ్మ తల్లి కొండ ప్రాంతానికి చేరుకోవడంపై వైఎస్సార్‌సీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ ఉన్నప్పటికీ, పులిని బంధించేందుకు సిబ్బంది వద్ద కనీస అత్యాధునిక పరికరాలు లేకపోవడం విచారకరమని విమర్శించారు.
పులి శాటిలైట్ సిటీ వంటి జనసాంద్రత కలిగిన ప్రాంతాల్లోకి ప్రవేశించకముందే యుద్ధ ప్రాతిపదికన బంధించాలని డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు 'రెడ్ బుక్'రాజ్యాంగం నడుస్తోందని భరత్ మండిపడ్డారు. మాజీ మంత్రులపై అక్రమ అరెస్టులు, దాడులు కూటమి ప్రభుత్వ ఆటవిక పాలనకు నిదర్శనమని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు కేంద్ర బలగాల సహాయం కోరుతూ కేంద్రానికి



నివేదిక అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.



# పశువుల దాహార్తి తీర్చడమే లక్ష్యం: ఎమ్మెల్యే బత్తుల

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
నియోజకవర్గంలోని చెరువులను తక్షణమే నింపి, పశువులకు తాగునీరు, పొలాలకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు.
మంగళవారం తన కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పశువుల తాగునీటి ఎద్దడిని నివారించేందుకు మూడు రోజుల్లోగా చాగల్నాడు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు విడుదల చేయాలని ఆదేశించారు. శ్రీకృష్ణపట్నం పంప్ హౌస్ (స్టేజ్-3) ద్వారా పల్లకడియం గ్రామానికి సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఇందుకోసం రూ. 2 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వెంటనే ట్రయల్ రన్ నిర్వహించాలని సూచించారు. వెంకటనగరం పంపింగ్ స్కీమ్ స్టేజ్-1 ద్వారా గాడాల గ్రామానికి కూడా మూడు రోజుల్లో నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుల సమస్యల పరిష్కారంలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యంవహించరాదని,అవసరమైతేఉన్నతాధికారుల తో మాట్లాడి నీటి విడుదల వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# మాచర్ల జాతీయ రహదారి విస్తరణ పరిశీలన

**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04**
నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి అంబేద్కర్ పార్క్ నుండి రాయవరం జంక్షన్ వరకు స్థలాలను , తహసీల్దార్ బి.కిరణ్ కుమార్ మాచర్ల, మునిసిపల్ కమిషనర్ , మాచర్ల, అర్బన్ సి.ఐ వెంకటరమణ . మాచర్ల, తదితర అధికారులు పరిశీలించారు.నేషనల్ హైవే అధికారులు
ఈ మార్గంలో రోడ్డు విస్తరణకు అవసరమైన భూములు, మార్గదర్శకాలను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు.
ఈ పరిశీలనలో రోడ్డు విస్తరణ ప్రణాళిక, భూసేకరణ విషయాలు, ప్రభావిత కుటుంబాలకు



పరిహారాలు మొదలైన అంశాలపై చర్చించారు.
ఈ పనులతో మాచర్ల ప్రాంతంలో రోడ్డు రవాణా మరింత సౌకర్యవంతం అవుతుందని, ప్రజలకు



వేగవంతమైన రవాణా సౌలభ్యం అందుతుందని అధికారులు తెలిపారు.

# ఈ నెల 8న తూర్పుగోదావరి జిల్లా టీడీపీ ప్రమాణ స్వీకారం

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా బొడ్డు వెంకటరమణ చౌదరి మరియు కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఈ నెల 8వ తేదీ (ఆదివారం) రాజమహేంద్రవరంలో ఘనంగా జరగనుంది. ఉదయం 9 గంటలకు బూరుగుపూడిలోని టీడీపీ కార్యాలయం నుండి భారీ ర్యాలీ ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు రాజమండ్రిలోని చెరుకూరి వీర్రాజు - సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్లో బహిరంగ సభ మరియు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ వేడుకకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని బొడ్డు వెంకట రమణ చౌదరి పిలుపునిచ్చారు.



# రాజానగరం మండలంలో పులి కలకలం:
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
రాజానగరం మండలంలోని రఘునాథపురం పరిసరాల్లో పెద్దపులి సంచారం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది. నిన్న తెల్లవారుజామున రైతు కందిరెళ్ల యలమంచలికి చెందిన గేదెపై పులి దాడి చేసింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెంటనే ఘటన స్థలానికి చేరుకుని బాధిత రైతును పరామర్శించారు. దివాన్‌చెరువు, రఘునాథపురం, స్వరూప నగర్, శ్రీరామపురం, శ్రీకృష్ణపట్నం, పోలీస్ క్వార్టర్స్ పరిసరాల్లో పులి సంచరిస్తున్నట్లు గుర్తించారు. ప్రజలు ఒంటరిగా పొలాలకు, తోటలకు వెళ్లవద్దని ఎమ్మెల్యే సూచించారు. అటవీ శాఖ అధికారులు ఇప్పటికే బోన్లు ఏర్పాటు చేశారని, త్వరలోనే పులిని పట్టుకుని అడవిలో విడిచిపెడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నన్నయ వర్సిటీ క్రాస్ కంట్రీ విజేతలు: హేమంత్, అర్చనలకు స్వర్ణ పతకాలు

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'అంతర కళాశాలల క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్' పోటీలు ఉత్సాహంగా సాగాయి. రాజానగరం నుండి కానవరం వరకు 10 కిలోమీటర్ల మేర సాగిన ఈ పరుగు పందాన్ని రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి ప్రారంభించారు. రాజమహేంద్రవరం ఎస్.కె.వి.టి. డిగ్రీ కళాశాల విద్యార్థి కె. హేమంత్ (36.06 నిమిషాలు) ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. జె. సతీష్ (సిల్వర్), ఇ. సురేష్ రెడ్డి (బ్రాంజ్) తర్వాతి స్థానాల్లో నిలిచారు. భీమవరం డి.ఎన్.ఆర్. కళాశాల విద్యార్థిని బి. అర్చన (47.03 నిమిషాలు) గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. టి. సురేఖ రత్నం (సిల్వర్), సిహెచ్. అనిత (బ్రాంజ్) పతకాలు సాధించారు. మెన్ విభాగంలో ఎస్.కె.వి.టి. డిగ్రీ కాలేజ్, ఉమెన్ విభాగంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ విజేతలుగా నిలిచాయి. విజేతలను అభినందించిన వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ మాట్లాడుతూ, ఓటమిని గెలుపుగా మార్చుకునే సామర్థ్యం క్రీడాకారులు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ పోటీల ద్వారా ఎంపికైన ఆరుగురు పురుష క్రీడాకారులు ఫిబ్రవరి 15 నుండి హర్యానా (రోహ్తక్) లో, ఆరుగురు మహిళా క్రీడాకారులు ఫిబ్రవరి 27 నుండి కర్ణాటక (మంగళూరు) లో జరిగే ఆల్ ఇండియా క్రాస్ కంట్రీ పోటీలలో విశ్వవిద్యాలయం తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. పి. వెంకటేశ్వరరావు, క్రీడా విభాగం సిబ్బంది మరియు పోలీసులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు ఉచిత కళ్లజోళ్ల పంపిణీ

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
రాజమహేంద్రవరం ఎస్.కె.వి.టి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇటీవల ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన కంటి పరీక్షల్లో దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించిన విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కంటి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వారంలోగా ఎన్యూమరేషన్ బ్లాక్‌ల గుర్తింపు: కమిషనర్ రాహుల్ మీనా

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
రాజమహేంద్రవరంలోజనగణనసుసమర్థవంతంగానిర్వహించేందుకు సచివాలయ సిబ్బందికి బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ 2026 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు మొదటి దశ (హౌస్ లిస్టింగ్), 2027 ఫిబ్రవరిలో రెండో దశ (జన గణన) ప్రక్రియ జరుగుతుందని, వారం రోజుల్లోగా వార్డుల వారీగా 700 మంది జనాభాతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్‌లను గుర్తించాలని, అర్బన్ ఔట్ గ్రోత్ కింద పిడింగొయ్యి ప్రాంతంలోనూ బ్లాక్‌లను సిద్ధం చేయాలని ఆదేశించారు. తొలిసారిగా ఈ సర్వేను డిజిటల్ పద్ధతిలో, అత్యంత పారదర్శకంగా నిర్వహించనున్నరని తెలిపారు. కావున సిబ్బంది ముందస్తు ప్రణాళికతో డోర్-టు-డోర్ వివరాల సేకరణకు సిద్ధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే గోరంట్ల



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
రైతులకు పూర్తి భూమి హక్కులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బుధవారం కడియం మండలం పొట్టిలంక గ్రామంలో రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం భూములపై యజమానులకు హక్కు లేకుండా తెచ్చిన చట్టాన్ని రద్దు చేసి, రైతులకు భరోసా కల్పించామని, పాస్ పుస్తకాలపై గత ముఖ్యమంత్రి ఫోటోలు తొలగించి, ప్రభుత్వ రాజముద్రతో అధికారికంగా జారీ చేస్తున్నామని, భూ తగాదాలు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయంగా సర్వే నిర్వహించి, ప్రతి రైతుకు వారి భూమిపై పూర్తి హక్కులు కల్పిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా పొట్టిలంకలో మొత్తం 977 పుస్తకాలకు గాను ప్రస్తుతం 827 పంపిణీ చేశాం. మిగిలిన వాటిని కూడా ఎటువంటి ఖర్చు లేకుండా త్వరలోనే అందజేస్తామన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు డొక్కా నాథ్ బాబు, సర్పంచ్ వెలుగుబంటి రఘురాం, జనసేన నేత ముద్రగడ జెమ్మి, తహసీల్దార్ సునీల్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# “రైతుక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం:ఎమ్మెల్యే బొలిశెట్టి“

**తాడేపల్లిగూడెం (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**
రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గూడెం మండలం వెంకట రామన్న గూడెంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. రైతులకు పాస్ బుక్కుల పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ఇబ్బందులను తొలగించి అనేక సంక్షేమ చర్యలు చేపట్టిందన్నారు. కోకో, కొబ్బరి రైతులకు రాయితీలు ఇచ్చామని తెలిపారు. ట్రాక్టర్లు, డ్రోన్లు తదితర వ్యవసాయ పరికరాలను అందజేస్తున్నామన్నారు. తక్కువ ధరలకు ఎరువులు పురుగు మందులు సరఫరా చేస్తున్నామని తెలిపారు.అధికారం చేపట్టిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అమలు చేసి



రైతు లకు మేలుచేశామని అన్నారు.
రాజముద్రతో పట్టాదారుపాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. రైతుల భూముల విషయంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ అరాచక పాలనలో రైతులను కష్టాలు పాలు చేశారని విమర్శించారు.రైతులు, కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఆలోచనలు చేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వ మంచి పరిపాలనను చూసి ఓర్వలేక వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సునీల్ కుమార్, బిజెపి ఇన్చార్జి ఈత కోట తాతాజీ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అడప ప్రసాద్, పుల్లా బాబి,జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి,పసుమర్తి రామ్ లక్ష్మణ్, మరిడిచిన్న,అరసాలనారాయుడు, గోతం పోసిబాబు, మణికల లక్ష్మణ రావు, మరిడి శ్రీను, టిడిపి నాయకులు, చేపల రమేష్, వాడపల్లి సుబ్బరాజు, పైబోయినవెంకటరామయ్య,బేతనగిరిధర్,అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కలవల్ల చంగమ్మ ప్రధమ వర్ధంతి సందర్భంగా అద్భుత అన్నదానం
## కొమ్మూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో



**రైల్వే కోడూరు,జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 04**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం జి.వి.పురం/గాదెల వెంకటరాంపురం నివాసులు కీర్తిశేషులు కలవల్ల గంగిరెడ్డి శ్రీమతి ధర్మపత్ని కీర్తిశేషులు కలవల్ల చంగమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి సమీప బంధువులు వీసం సిద్ధారెడ్డి కొమ్మూరు భాస్కర్ రెడ్డి కొమ్మూరు నారాయణరెడ్డి కొమ్మూరు చంద్రారెడ్డి పాపన్న గారి వెంకటరెడ్డి మొదలగువారు పెద్ద ఓరం పాడు పంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశి నగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చేరుకుని చిన్నారులకు బాల బాలికలకు వృద్ధులకు వృద్ధ మహిళలకు వృద్ధ పురుషులకు దివ్యాంగులకు అద్భుతమైన ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేసి వారి చేతుల మీదుగా ఆశ్రమంలో అందరికీ వడ్డించి గొప్ప మానవత్వం చాటుకున్నారు.
ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ కలవల్ల చంగమ్మ వారికి ప్రత్యేక నివాళులు తెలిపారు వీసం సిద్ధారెడ్డి వారికి కొమ్మూరు భాస్కర్ రెడ్డి వారికి కొమ్మూరు నారాయణరెడ్డి వారికి కొమ్మూరు చంద్రారెడ్డి వారికి పాపన్న గారి వెంకటరెడ్డి వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు అభినందనలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం బృందం ఇలాగే అన్ని ప్రాంతాల వారు పిల్లల పుట్టినరోజులకు పెద్దల పెళ్లి రోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగాక్రిందిఫోన్నెంబర్లను సంప్రదించాలన్నారు 9703105755,9030068619,7382868619, 8501005384,7893603901,9440883354.

# తిరుమల లడ్డూ కల్తీ విషయంలో వైసీపీ దొంగ నాటకాలు సాగవు
## తిరుమల లడ్డూ కల్తీపై అతికారి క్రిష్ణ నిప్పులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి4:**
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో వైసీపీ ఆడుతున్న దొంగ నాటకాలను జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ తీవ్రంగా తిప్పికొట్టారు.
**బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ,**
గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపేలా వ్యవహరించారని మండిపడ్డారు. వైసీపీ నిజాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తుందని నిప్పులు చెరిగారు. లడ్డూ తయారీలో వాడే నెయ్యి కల్తీ జరిగిందని ఆధారాలతో సహా బయటపడినా, వైసీపీ నేతలు సిగ్గులేకుండా బుకాయిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలతో గత వైసీపీ ప్రభుత్వం ఆటలాడుకుందని, దీనికి వారు



ప్రాయశ్చిత్తం చేసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ చేస్తున్న కుట్రలను జనసేన కార్యకర్తలు, భక్తులు ఎక్కడికక్కడ అడ్డుకుంటారని హెచ్చరించారు.
ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తిరుమలపూర్వ వైభవాన్ని, పవిత్రతను కాపాడటానికి కట్టుబడి ఉందని అతికారి క్రిష్ణ స్పష్టం చేశారు.
శ్రీవారి పవిత్రతను కాపాడే క్రమంలో జనసేన పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని, వైసీపీ నేతల అవాస్తవ ప్రచారాలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయక్రిష్ణ, ఒంటిమిట్ట మండల జనసేన నాయకులు ఏబీ నిత్యానంద రెడ్డి, ఎనమదాల కిరణ్ కుమార్, పోలి నరసింహ,పల్లె సుబ్బరామిరెడ్డి, పల్లె రామ సుబ్బారెడ్డి, శ్రీరామ్ బొడ్డు, కట్ట షణ్ముగ,టిడిపి రాజంపేట పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, ఎన్నారై చలపాటి చంద్ర, దేరంగుల శ్రీకాంత్, అవ్వారు రవిశంకర్, రామ సుబ్బారెడ్డి, గంగయ్య, విజయ్, బాబి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేవీ డిపో నిర్మాణ ప్రక్రియ నిలిపివేయాలి.
## -హ్యూమన్ రైట్స్ ఫోరం డిమాండ్

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 04,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం: నేవల్ ఆయుధ డిపో నిర్మాణం కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తలపెడుతున్న భూసేకరణ ప్రయత్నాలని తక్షణమే విరమించుకోవాలని మానవ హక్కుల వేదిక బుధవారం (హెచ్ఆర్ఎఫ్) డిమాండ్ చేసింది. డిపో నిర్మాణానికిపోలవరం,గోపాలపురం నియోజకవర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో నేరుగా వారి నుంచి అభ్యంతరాల స్వీకరణ కార్యక్రమాన్ని సభ్యులు నిర్వహించారు .ఆయుధ డిపో కోసం రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా 1300 ఎకరాలు సేకరించే ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో నలుగురు సభ్యుల మానవ హక్కుల వేదిక బృందం కొయ్యలగూడెం మండలంలో వివిధ గ్రామాల ప్రజలను కలిసి నిజ నిర్ధారణ చేపట్టింది. ప్రజలందరూ కూడా ఈ భూసేకరణ ప్రయత్నాలను ముక్తకుఠంలో వ్యతిరేకించారన్నారు. రైతుల భూముల్లో నీటి లభ్యత పుష్కలంగా ఉండటంలో, సుభిక్షమైన వ్యవసాయం సంవత్సరం పొడుగునా నడుస్తోందన్నారు. వర్జీనియా పొగాకు, పామాయిల్, పత్తి, జీడి మామిడి, అరటి, మొక్కజొన్న, చెరుకు పంటలతో పాటు రకరకాల కూరగాయల వ్యవసాయం చేస్తున్నారని, కొందరు సంవత్సరానికికి రెండు పంటలు పండిస్తుండగా, మరి కొంతమంది మూడు పంటలు కూడా పండిస్తున్నారన్నారు. వ్యవసాయం వారికి లాభసాటిగా ఉన్నదనీ, అటువంటి భూములని ఇటువంటి ప్రాజెక్ట్ కోసం ఇవ్వాలని వారిని ఒత్తిడి పెట్టడం ఏ పాటి విజ్ఞత అనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నం అవుతుందన్నారు.
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూ బ్యాంకులలో లక్షల ఎకరాలు ఖాళీగా ఉన్నాయనీ, ఈ ప్రాజెక్టుకి అటువంటి భూములు ఇవ్వడంలో ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏమిటో ప్రజల్లో సందేహాలు వ్యక్తం అవుతున్నాయి అన్నారు. ఖాళీ భూములని వదిలేసి ఇటువంటి సస్యశ్యామలమైన భూములని ఇమ్మని ప్రజలని ఇబ్బంది పెట్టడం అన్యాయం కాక మరేమి కాదన్నారు. హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై రాజేష్, రాష్ట్ర కార్యదర్శి జి రోహిత్ లు పేర్కొన్నారు.

# ‘ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం‘ అవగాహన సదస్సు



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఈ యేసురాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వెదుల్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ యేసురాణి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి, పౌష్టికాహారం ద్వారా క్యాన్సర్‌ను అరికట్టవచ్చని తెలిపారు. 18 ఏళ్లు పైబడిన వారు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి “ముందస్తు పరీక్ష – క్యాన్సర్ నుంచి రక్ష“ అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది వై.యస్.రాయుడు, దైవకృప, కావేరి, నగేష్ బాబు, శాంతి, ఆశా కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగవరంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలంలోని సింగవరం గ్రామంలో రీ-సర్వే పూర్తయిన రైతులకు బుధవారం రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. స్థానిక గ్రామ సచివాలయంలో తహశీల్దార్ అంకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వే పూర్తయిన రైతులకు సచివాలయాల ద్వారా పాసుపుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగన చినపోశయ్య, పంచాయతీ కార్యదర్శి, విఆర్వో, సచివాలయ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: మంత్రి వాసంశెట్టి సుభాష్



**తూర్పుగోదావరి జిల్లా, రామచంద్రపురం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ‘ప్రజా దర్బార్‘లో ఆయన స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఓపికగా విన్న మంత్రి, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్మికులు, పేదల సమస్యల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రత్యక్ష సంభాషణ ద్వారా న్యాయం చేయడమే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉండవెల్లి శివ, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు మరియు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అనపర్తి లో ప్రజా దర్బార్



**తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ‘ప్రజా దర్బార్‘ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మొత్తం 83 ఫిర్యాదులు అందాయని తెలిపారు. వీటిలో ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ-సర్వే ఇబ్బందులు, నకిలీ ఇంటి పట్టాలు, మరియు కొత్త పెన్షన్ల మంజూరుపై అర్జీలు వచ్చాయన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల కేసులో పోలీసుల నిర్లక్ష్యం: జీవీ హర్షకుమార్



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెంది 11 నెలలు గడిచినా పోలీసులు ఇప్పటికీ స్పష్టత ఇవ్వడం లేదని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రవీణ్ పగడాలది స్పష్టమైన హత్య అని, అయితే పోలీసులు దీనిని రోడ్డు ప్రమాదంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పోస్టుమార్టం నివేదికను బయటపెడితే వాస్తవాలు తెలుస్తాయని, కోర్టు ఆదేశించినా పోలీసులు కౌంటర్ రిపోర్ట్ దాఖలు చేయకపోవడంపై ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో అరాచకాలు పెరిగాయని, కార్పొరేట్ సంస్థల కోసం భూములను ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. కాకినాడ సీ పోర్ట్‌లో అక్రమ డ్రెజింగ్ వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హత్యలు, అక్రమాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హర్షకుమార్ హెచ్చరించారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాల పిలుపు

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 4, జనసముద్రం న్యూస్ :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె చేపట్టాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. బుధవారం రాజమహేంద్రవరంలో జరిగిన జిల్లా సదస్సులో నాయకులు




ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. కొత్త లేబర్ కోడ్లు కార్మిక హక్కులకు విరుద్ధమని, ఇవి యజమానులకు కొమ్ముకాసేలా ఉన్నాయని నేతలు విమర్శించారు. ఫిబ్రవరి 12న విధులను బహిష్కరించి, ర్యాలీలు మరియు బహిరంగ సభల ద్వారా సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేసి, పాత కార్మిక చట్టాలనే సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో AITUC, CITU మరియు ICFTU సంఘాల నాయకులు కె.ఎస్.వి. రామచంద్రరావు, నల్లా రామారావు, అల్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముంబయి సంత్ గార్డియో అమరావతి యూనివర్సిటీలో సాఫ్ట్‌బాల్ పోటీలకు మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రియాంక ఎంపిక.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్:పిబ్రవరి4**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం,మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని వెచ్చంగి ప్రియాంక ఆంధ్రా యూనివర్సిటీ జట్టు తరపున ఫిబ్రవరి 6,7 తేదీల్లో ముంబయి సంత్ గార్డియో అమరావతి యూనివర్సిటీలో జరుగనున్న అంతర రాష్ట్ర యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.కె.టి. మహాలక్ష్మి,ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి ఎల్. రమణమ్మ,మరియు ఇతర అధ్యాపక బృందం ప్రియాంకకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పోటీల్లో విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.






Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 04**



పల్నాడు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జరిగిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో రాయవరం గ్రామానికి సంబంధించిన (గాలి గణేష్, పినపాటి ప్రవీణ్ కుమార్, కడియం వెంకట్ లక్ష్మీ నరసింహారావు) అర్జీలను మాచర్ల తహసీల్దారు బి. కిరణ్ కుమార్, మాచర్ల మండల సర్వేయర్ మరియు రాయవరం గ్రామ రెవెన్యూ అధికారి రాయవరం గ్రామంలో పరిశీలించారు.

## దేవరం పాడు నేతి వెంకన్న స్వామి హుండీ ఆదాయం రూ.4,11,534




**(జనసముద్రం )(నాయక్) (రాజుపాలెం)**

రాజుపాలెం మండలం దేవరంపాడు గ్రామ శివారులోని శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి నేతి వెంకన్నగా పిలవబడే దేవస్థానం దేవరంపాడు నందు హుండీ తెరువగా రూ.4,11,534 ఆదాయం రావడం జరిగిందని దేవస్థానం ఈవో గణపతి సురేష్ బుధవారం దేవస్థానంలో తెలియజేశారు.

రాబోయే స్వామివారి తిరణాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లుగా కూడా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ యాన్ వి రవి కుమార్ చేజెర్ల గ్రూప్ టెంపుల్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు నూతన తహసీల్దార్‌గా పి. మురళీబాబు నియామకం

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.పీబ్రవరితేది 4**



పాడేరు కలెక్టర్ కార్యాలయంలో మెజిస్టీరియల్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పి.మురళీబాబు కొయ్యూరు మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.గత రెండు వారాలుగా ఖాళీగా ఉన్న ఈ స్థానాన్ని భర్తీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ ప్రసాద్ విధుల్లో ఉండగానే గుండెపోటుతో అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఆయన మరణానంతరం తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉండటంతో మండలంలో రెవెన్యూ పరిపాలన స్తంభించింది.అనేక ఫైళ్లు, ధ్రువీకరణ పత్రాలు మరియు ప్రజా సమస్యలు పెండింగ్‌లో పడిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ప్రస్తుతం పాడేరు నుంచి బదిలీపై వచ్చిన పి.మురళీబాబు నియామకంతో మండల పరిపాలన తిరిగి గాడిలో పడుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నూతన తహసీల్దార్ రాకతో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తవుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసిన తాసిల్దార్ క్రాంతి కుమార్ టిడిపి నాయకులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4**



లక్కిరెడ్డిపల్లి మండలం కస్తూ రాజు గారి పల్లి నందు పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు తాసిల్దార్ క్రాంతికుమార్ టిడిపి నాయకులు అందించడం జరిగినది

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం.. మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ సూచనల మేరకు. కస్తూరాజుగారి పల్లి గ్రామ సచివాలయం నందు నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో భాగంగా..మండల తాసిల్దార్ క్రాంతి కుమార్ తో కలసి అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసిన టిడిపి నాయకులు క్లస్టర్ కన్వీనర్ శంఖారావు జయరాం మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేందర్ రెడ్డి సీనియర్ నాయకులు, యాగంటి పాపయ్య సిద్దక వెంకట్రామిరెడ్డి , కొత్తపల్లి యోగాంజనేయులు, రామాంజుల్ రెడ్డి, రాచపల్లి జనార్దన్ రెడ్డి,టక్కు వెంకట్రామిరెడ్డి రెడ్డి,డీలర్, సుబ్బయ్య, కృష్ణయ్య,సురభి సుబ్బరాయుడుకస్తూరాజుగారి పల్లి గ్రామం టిడిపినాయకులు, కార్యకర్తలు ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## మద్దిరేవుల ధర్మారెడ్డి సతీమణి లక్ష్మీదేవి దశదిన ఖర్మఖాండలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4**

లక్కిరెడ్డిపల్లెమండలం మద్దిరేవుల గ్రామం రెడ్డివారిపల్లికి చెందిన వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు మద్దిరేవుల ధర్మారెడ్డి సతీమణి లక్ష్మీదేవి దశదిన ఖర్మఖాండ కార్యక్రమం బుధవారం జరిగింది.

ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి హాజరై, లక్ష్మీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా వారు ధర్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, ఎంపిటిసి శంకర్ నాయుడు, ఉప సర్పంచ్ సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బరాజు, , వైస్సార్సీపీ నాయకులు హరినాధ రెడ్డి, నాగిరెడ్డి, రాఘవ రెడ్డి, రవిరెడ్డి, సభపతి నాయుడు, గంగయ్య, దిలీప్ రాజు, తదితరులు ఉన్నారు

## ఫాతిమాపురం సెంటర్ లోఎక్సైజ్ వారు (బెల్ట్ షాపు) నిర్వాహకులపై దాడులు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఫిబ్రవరి 04**

చింతలపూడి మండలం, ఫాతిమాపురం సెంటర్ లో ఎక్సైజ్ నేరములు కొరక తనిఖీలు నిర్వహించగా, అనధికార మద్యం షాపులు (బెల్ట్ షాపు) నిర్వాహకుల పై దాడులు నిర్వహించగా బొర్రా నాగేంద్ర బాబు అను వ్యక్తి వద్ద నుండి 180 యంల్ పరిమాణం కలిగిన (10) డ్యూటీ పెయిడ్ (డీపీల్) మద్యం సీసాలను స్వాధీన పరచుకొని, ఆ వ్యక్తి పై కేసు నమోదు చేయడమైనది అని స్థానిక ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలిపినారు!

## రియల్ దందా పై చర్యలు ఎక్కడ....?

**(జనసముద్రం )(నాయక్) (రాజుపాలెం :)**





వ్యవసాయ భూములను నివాస ప్రాంతాలుగా మార్చడంకోసంనిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అనధికార వెంచర్లపై కఠిన చర్యలు తీసుకునే నాథుడే లేకపోవడంతో మూడు వెంచర్లు..ఆరు ప్లాట్లుగా మారింది మండలంలోని రాజుపాలెం గ్రామం శివారులో పుట్టగొడుగుల్లా రియల్ దందా కొనసాగుతోంది. లే అవుట్ లేని ప్లాట్ల విక్రయాలు, అక్రమ వెంచర్లు నిరోధించడంలో అధికారుల పర్యవేక్షణ కొరవడింది. నిబంధనల ప్రకారం తొలుత వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేయించాలి. 33 అడుగుల వెడల్పుతో బీటీ రోడ్లు, సరిపడా కాల్వలు నిర్మించాల్సి ఉంటుంది. విద్యుత్తు స్తంభాలను అమర్చి, నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలి. లే అవుట్ చేసే స్థలంలో పచ్చదనం కోసం మొక్కలు నాటడంతోపాటు 10 శాతం స్థలాన్ని గ్రామ పంచాయతీలకు ఇవ్వాలి.. నిబంధనల మేరకు లే అవుట్లో ప్లాట్లను కొనుగోలు చేసే వారి నుంచి కేవలం నిర్మాణ రుసుం మాత్రమే పంచాయతీలు వసూలు చేస్తాయి.

కానీ ఇవన్నీ ఎక్కడా జరగడం లేదు. లే అవుట్ లేని ప్లాట్లను కొనుగోలు చేసిన సామాన్యులకు ఇంటి నిర్మాణ కష్టాలు వెంటాడుతున్నాయి.

## కోరం లేకుండానే మండల పరిషత్ సమావేశం.

- ప్రభుత్వ అధికారా? టిడిపి కార్యకర్తా?
- ఎంపిడివో పై ఎంపిటిసిలింగంగుంట్ల రాములు ధ్వజం.

**పుల్లల చెరువు,ఫిబ్రవరి 5 జనసముద్రం న్యూస్.**



మండల కేంద్రమైన పుల్లల చెరువు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేకుండానే ఎంపిడివో నిర్వహించారనివైసిపి మల్లపాలెం ఎంపీటీసీ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగంగుంట్ల.రాములు ఆరోపించారు.

బుధవారం మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపిటిసి లింగంగుంట్ల.రాములు మాట్లాడుతూ,మండల పరిషత్ సమావేశానికి పదిహేను మంది ఎంపిటిసి లకు గాను 14 మంది ఎంపిటి సి లకు గాను ఏడు మంది మాత్రమే హాజరయ్యారని,సమావేశానికి కోరం కావాలంటే 8 మంది హాజరై రిజిస్టర్ లో సంతకాలు చేయాలన్నారు.కానీ ఏడు మంది ఎంపిటిసి లు సంతకాలు చేశారన్నారు. తాను సమావేశంలోకి వెళ్లి తాను సభ్యుడినని కోరం లేకుండానే సమావేశం నిర్వహించడమేమిటని,సంతకాలు చేసిన రిజిస్టర్ ను చూపించాలని తాను ఎంపిడివో ను ప్రశ్నించానని, కోరం ఉందని ఎనిమిది మంది సభ్యులు సంతకాలు చేశారని మీరు సంతకం చేస్తేనే రిజిస్టర్ చూపిస్తానని ఎంపిడివోమరియదాసు అన్నారని ఆయన తెలిపారు. కోరం లేకుండానే సమావేశం నిర్వహించారన్నారు. రాజ్యాంగం,పంచాయతీ రాజ్ చట్టంలో కోరం లేకుండా సమావేశాన్ని జరపకూడదని వున్నా ఎంపిడివో అధికారపార్టీని అడ్డం పెట్టుకొని సమావేశం నిర్వహించాడని ఆయన ధ్వజమెత్తారు. ఎంపిడివో ప్రభుత్వ అధికారిగా విధులు నిర్వహిస్తూ, అధికారపార్టీ కి కొమ్ము కాయడమేంటని ఆయన అన్నారు.

ప్రభుత్వ అధికారా లేక టీడీపీ కార్యకర్తనా అని ఆయన ప్రశ్నించారు.ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో విశేషంగా రాణించాలి.

### ఫైనల్ మ్యాచ్ లో పాల్గొని విన్నర్,రన్నర్ లకు ట్రో పిలతో పాటు ప్రైజ్ మనీలను అందజేసిన మంత్రి మండిపల్లి

**లక్కడిపల్లి ,జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4**







యువత చదువుతోపాటు క్రీడల్లో విశేషంగా రాణించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు.అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఆర్పిఎల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి ఆర్గనైజర్లు ఘన స్వాగతం పలికారు. ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన విన్నర్, రన్నర్లకు ట్రోఫీలతో పాటు ప్రైజ్ మనీలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు.

కూటమి ప్రభుత్వం క్రీడలు ప్రోత్సహించేలా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు. రాయచోటిలో త్వరలో అత్యాధునిక హంగులతో క్రీడామైదానం ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. నెలరోజుల పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎటువంటి సమస్యలుతలెత్తకుండాప్రశాంతమైన వాతావరణంలో క్రీడాకారులలో క్రీడా నైపుణ్యం పెంపొందించేలా క్రికెట్ క్రీడలను ఏర్పాటు చేసిన ఆర్గనైజర్ లను వారు ప్రత్యేకంగా అభినందించారు....

## ప్రజలకు ఉపయోగపడని బస్సు షెల్టర్

### సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు

**రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 4**




రామాపురం నల్లగుట్ట పల్లి గ్రామపంచాయతీ పరిధిలో రూ.15 లక్షల ప్రజాధనంతో నిర్మించిన బస్టాప్ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా నిరుపయోగంగా మారిందని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు,బుధవారం సిపిఐ బృందం నిరుపయోగంగా ఉన్న బస్టాప్ వద్ద నిరసన తెలియజేశారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికులకు సౌకర్యంగా ఉండాల్సిన స్థలంలో బస్ స్టాప్ ఏర్పాటు చేయకుండా పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు ఉపయోగం లేని చోట బస్ షెల్టర్ ఏర్పాటు చేయడంతో అది పూర్తిగా నిరుపయోగంగా మారింది, కానీ ప్రయాణికులు వివిధ రకాల పనుల నిమిత్తం వందలాదిమంది ఎండ, వర్షాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు నిలబడేందుకు కనీస సౌకర్యాలు కూడా లేవు.

ప్రజల అవసరాలను పక్కనపెట్టి కేవలం నిధులు ఖర్చు చేసినట్లు చూపించడమే పాలకుల లక్ష్యంగా కనిపిస్తోంది. ప్రణాళిక లేకుండా, ప్రయాణికుల అభిప్రాయాలు తీసుకోకుండా నిర్మించిన ఈ బస్టాప్ ప్రజాధనదుర్వినియోగానికి నిదర్శనంగా నిలుస్తోంది. అధికారులు తక్షణమే స్పందించి బస్టాప్‌ను ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలి. లేనిపక్షంలో దీనిపై ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్ర, సిపిఐ రామాపురం మండల సహాయ కార్యదర్శి కత్తి సురేంద్ర, రైతు సంఘం నాయకులు షబీర్, నియోజవర్గ కార్యవర్గ సభ్యులు కొమ్ము ఓబులేసు, మహిళా సంఘం కార్యకర్త లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

## కుర్మేడు జడ్పిహెచ్ఎస్ వేదికగా సీఎం కప్ క్రీడా పోటీలు

### దేవరకొండ నియోజకవర్గ స్థాయిలో ప్రారంభం.

**చింతపల్లి ఫిబ్రవరి 4 జనసముద్రంన్యూస్**



దేవరకొండ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ కుర్మేడు పాఠశాల మైదానంలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతగాని అలివేలు సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల విద్యాధికారి నిరుడు అంజయ్య స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అనంత రెడ్డి,వింజమూరుజడ్.పి. హెచ్.ఎస్ప్రధానోపాధ్యాయులు నరసింహారావు , జడ్.పి.హెచ్.ఎస్ కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు పద్మాచారి , కుర్మేడు గ్రామ సర్పంచ్ చెన్నమ్మ లాలయ్య , ఉపసర్పంచ్ అనంత పవన్ , మాజీ ఎంపీటీసీలు కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, ఉప్పు శ్రీశైలం తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచే క్రీడాకారులను గుర్తించి, వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలతో పాటు అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి ఆలోచనతో సీఎం కప్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత మత్తు పానీయాలకు అలవాటు పడకుండా, సోషల్ మీడియాకు దూరంగా ఉండి క్రీడల ద్వారా క్రమశిక్షణతో జీవితంలో ముందుకు సాగాలని సూచించారు.

ఈ టోర్నమెంట్‌ను అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు. అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన క్రీడాకారులు ఖో–ఖో, వాలీబాల్,కబడ్డీక్రీడాంశాల్లోఉత్సాహంగాపాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో పీడీలు జె. చంద్రయ్య, ఐ. జయమ్మ, సీహెచ్. ఎల్లయ్య, ఎం.డి. తస్లీమ్, ఎన్. రంగ నాయక్, ఆవుల శ్రీనివాస్, పి. ఇద్దయ్య, ఎం.డి. రెహానా, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు హార్ట్ టూ హెల్ప్ సేవలు

**శంకర్ పల్లి,(జనసముద్రంన్యూస్ ఫిబ్రవరి 04)**

హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం, కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. బుధవారం నిర్వహించిన

ఈ కార్యక్రమంలో మొత్తం 45 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా పబ్లిక్ పరీక్షలు రాయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బి. గణేష్ రావు (డిప్యూటీ సెక్రెటరీ, విద్యుత్ శాఖ) సహకారంతో మహాలింగాపురం ప్రభుత్వ పాఠశాలలో 31 మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని





పంపిణీ చేశారు. అలాగే హేమావతి (విద్యుత్ శాఖ) సహకారంతో కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు.దాతల సహకారంతో గత కొన్ని సంవత్సరాలుగా ఈ రెండు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోటుపుస్తకాలు, వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు చేయడంతో పాటు, ప్రస్తుతం పబ్లిక్ పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్, జ్యామెట్రీ బాక్స్, లాంగ్ స్కేల్, బాల్ పెన్, పెన్సిల్, షార్పనర్,ఎరేజర్‌తదితర సామాగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు.

ఈ సేవలకు సహకరించిన దాతలకు ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సీతాలక్ష్మి, ఉపాధ్యాయులురెహానా, అనుపమ, పద్మ, గీతాంజలి, అంజయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట చేరుకున్న బండ్ల గణేష్ సంకల్పయాత్ర

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 4:**

సినీనటుడు నిర్మాత బండ్ల గణేష్ సంకల్ప పాదయాత్ర బుధవారం సాయంత్రం ఒంటిమిట్టకు చేరుకుంది. బండ్ల గణేష్ సంకల్ప పాదయాత్రకు ఒంటిమిట్ట టిడిపి నాయకుల మద్దతు తెలిపారు

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి సన్నిధికి సంకల్పయాత్రగా సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ చేపట్టనున్న పాదయాత్రకు ఒంటిమిట్ట నాయకులు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా బండ్ల గణేష్ తన సంకల్పాన్ని వివరించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గడప వద్ద నిలబడి చేసిన మొక్కుబడి ప్రకారం "నా గడప నుంచి నీ కొండ దాకా పాదయాత్ర"గా ఈ యాత్ర సాగుతుందని తెలిపారు. ఆ సమయంలో తన మనసులో ఉన్న ఆవేదన, ప్రార్థనల ఫలితంగా పరిస్థితులు మారి, నారా చంద్రబాబునాయుడు మళ్లీ ప్రజల ఆశీర్వాదాలతో ముఖ్యమంత్రిగా



బాధ్యతలు చేపట్టడం, ఆయనపై నమోదైన కేసులు కోర్టుల్లో కొట్టివేయబడటం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.

"నా మనసు కుదుటపడింది. మా కుటుంబం మొక్కు గుర్తు చేసుకుంది. గడప నన్ను మొక్కుబడి తీర్చుకోమని అడుగుతోంది. శేషాచలం కొండ పిలుస్తోంది" అంటూ భక్తి భావాన్ని వ్యక్తం చేశారు.

జనవరి 19వ తేదీన ఉదయం 9 గంటలకు షాద్నగర్‌లోని తన ఇంటి గడప ముందు కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభించి, శ్రీవారి అనుగ్రహంతో తిరుమల కొండ చేరుకుని ఏడుకొండలవాడి దర్శనం చేసుకోవడం తన సంకల్పమని వెల్లడించారు. అమ్మా నాన్నల ఆశీర్వాదాలతో ఈ యాత్రను ప్రారంభిస్తున్నానని చెప్పారు.

ఇది రాజకీయ యాత్ర కాదని, పూర్తిగా భక్తి, విశ్వాసంతో చేస్తున్న మొక్కుబడి తీర్చుకునే యాత్ర మాత్రమేనని బండ్ల గణేష్ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, బొడ్డే వెంకటరమణ నాయుడు లాయర్ రామదాసు మాట్లాడుతూ, బండ్ల గణేష్ చేపట్టిన ఈ పాదయాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.. స్వామివారి ఆశీస్సులతో యాత్ర సాఫల్యం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలవల్ల చంగమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా అద్భుత అన్నదానం
## కొమ్మూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో



**రైల్వే కోడూరు,జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 04**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం జి.వి.పురం/గాదెల వెంకటరాంపురం నివాసులు కీర్తిశేషులు కలవల్ల గంగిరెడ్డి శ్రీమతి ధర్మపత్ని కీర్తిశేషులు కలవల్ల చంగమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి సమీప బంధువులు వీసం సిద్ధారెడ్డి కొమ్మూరు భాస్కర్ రెడ్డి కొమ్మూరు నారాయణరెడ్డి కొమ్మూరు చంద్రారెడ్డి పాపన్న గారి వెంకటరెడ్డి మొదలగువారు పెద్ద ఓరం పాడు పంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశి నగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చేరుకుని చిన్నారులకు బాల బాలికలకు వృద్ధులకు వృద్ధ మహిళలకు వృద్ధ పురుషులకు దివ్యాంగులకు అద్భుతమైన ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేసి వారి చేతుల మీదుగా ఆశ్రమంలో అందరికీ వడ్డించి గొప్ప మానవత్వం చాటుకున్నారు.

ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ కలవల్ల చంగమ్మ వారికి ప్రత్యేక నివాళులు తెలిపారు వీసం సిద్ధారెడ్డి వారికి కొమ్మూరు భాస్కర్ రెడ్డి వారికి కొమ్మూరు నారాయణరెడ్డి వారికి కొమ్మూరు చంద్రారెడ్డి వారికి పాపన్న గారి వెంకటరెడ్డి వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు అభినందనలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం బృందం ఇలాగే అన్ని ప్రాంతాల వారు పిల్లల పుట్టినరోజులకు పెద్దల పెళ్లి రోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగాక్రిందిఫోన్‌నెంబర్లను సంప్రదించాలన్నారు 9703105755,9030068619,7382868619, 8501005384,7893603901,9440883354.

# తిరుమల లడ్డూ కల్తీ విషయంలో వైసీపీ దొంగ నాటకాలు సాగవు
## తిరుమల లడ్డూ కల్తీపై అతికారి క్రిష్ణ నిప్పులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి4:**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో వైసీపీ ఆడుతున్న దొంగ నాటకాలను జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ తీవ్రంగా తిప్పికొట్టారు.

**బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ,**

గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపేలా వ్యవహరించారని మండిపడ్డారు. వైసీపీ నిజాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తుందని నిప్పులు చెరిగారు. లడ్డూ తయారీలో వాడే నెయ్యి కల్తీ జరిగిందని ఆధారాలతో సహా బయటపడినా, వైసీపీ నేతలు సిగ్గులేకుండా బుకాయిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలతో గత వైసీపీ ప్రభుత్వం ఆటలాడుకుందని, దీనికి వారు



ప్రాయశ్చిత్తం చేసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ చేస్తున్న కుట్రలను జనసేన కార్యకర్తలు, భక్తులు ఎక్కడికక్కడ అడ్డుకుంటారని హెచ్చరించారు.

ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తిరుమలపూర్వ వైభవాన్ని, పవిత్రతను కాపాడటానికి కట్టుబడి ఉందని అతికారి క్రిష్ణ స్పష్టం చేశారు.

శ్రీవారి పవిత్రతను కాపాడే క్రమంలో జనసేన పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని, వైసీపీ నేతల అవాస్తవ ప్రచారాలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయక్రిష్ణ, ఒంటిమిట్ట మండల జనసేన నాయకులు ఏబీ నిత్యానంద రెడ్డి, ఎనమదాల కిరణ్ కుమార్, పోలి నరసింహ,పల్లె సుబ్బరామిరెడ్డి, పల్లె రామ సుబ్బారెడ్డి, శ్రీరామ్ బొడ్డు, కట్ట షణ్ముగ,టిడిపి రాజంపేట పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, ఎన్నారై చలపాటి చంద్ర, దేరంగుల శ్రీకాంత్, అవ్వారు రవిశంకర్, రామ సుబ్బారెడ్డి, గంగయ్య, విజయ్, బాబి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# నసర్లపల్లి గ్రామపంచాయతీలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ

**చింతపల్లి ఫిబ్రవరి 4 జనసముద్రంన్యూస్**



చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సర్పంచ్ పంబలి మాలతి వెంకటయ్య ప్రారంభించారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ మహిళా సమాఖ్య భవనం ద్వారా గ్రామంలోని మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలం చేకూరుతుందని తెలిపారు .

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్లకొండ నర్సింహా వార్డు మెంబర్లు రాశిక శివకృష్ణ, నక్క సంపూర్ణ శివ, బొడ్డుపల్లి వెంకటమ్మ రాములు, పల్లె నర్సింహా, గడిగంటి సంధ్య పాపారావు, వలబోతు కాశయ్య, నల్ల అనూషయాదగిరి తదితరులు హాజరయ్యారు. అలాగే గ్రామస్థులు వినయ్ కుమార్, కొడిదాల శ్రీను, మేకల వెంకటయ్య, పున్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సన్నాయిల వెంకటయ్య, మహేష్, బొడ్డుపల్లి పరమేష్, వడ్లకొండ విజయ్ కుమార్ (శ్రీను), వలబోతు యాదగిరి, ఆదినారాయణ, షేక్ అబ్బాస్, గౌస్, చోటమియా, ఎలిమినేటి శేఖర్, నల్ల రాములు, సత్తయ్య, రజిత, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల దరఖాస్తులు ఆహ్వానం



**చింతపల్లి ఫిబ్రవరి 4 జనసముద్రంన్యూస్**

చింతపల్లి ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అమ్తుల్ జమాల్ అస్రా ఒక ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతిలో 100 సీట్లు అందుబాటులో ఉండగా, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక చేపడతామని పేర్కొన్నారు.ఈ ప్రవేశాల కోసం విద్యార్థులు ఫిబ్రవరి 28, 2026 లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19, 2026 నిర్వహించనున్నట్లు తెలిపారు.

అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# చింతపల్లిలో విహెచ్‌పీ గోరక్ష విభాగం సమావేశం

**చింతపల్లి ఫిబ్రవరి 4 జనసముద్రంన్యూస్:**



విశ్వహిందూ పరిషత్ నల్గొండ విభాగం ఆధ్వర్యంలో గోరక్ష విభాగం సమావేశం గురువారం ఉదయం 10:30 గంటలకు చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి ఆశ్రమం గోశాలలో నిర్వహిస్తున్నట్లు గో సేవా ప్రముఖులు గుర్రం వెంకటరమణ తెలియజేశారు.ఈ సమావేశానికి విభాగ్ పరిధిలోని గ్రామ గోరక్షకులు, ప్రకండ టోలీ సభ్యులు, జిల్లా గో సేవ టోలీ ప్రముఖులు హాజరుకానున్నారు. ముఖ్య అతిథిగా ఉత్తమ్ రావు కుదిడే రెండు క్షేత్రాల సంఘటన మంత్రి పాల్గొననున్నారు.ఈ సమావేశం అనంతరం మధ్యాహ్న భోజన ఏర్పాట్లు ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాల కొరకు జిల్లా గో సేవా ప్రముఖులు గుర్రం వెంకటరమణ, నల్గొండ జిల్లా కార్యదర్శి సంపత్ వర్మలను సంప్రదించాలని తెలిపారు.

# ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఎంపీడీవో కి ఘన సన్మానం.
## - భూపాలపట్నం సర్పంచ్, ఉప సర్పంచ్, తోగ్గూడెం ఉప సర్పంచ్.



**ఫిబ్రవరి 4 జనసముద్రంన్యూస్:**

నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన పినపాక ఎంపీడీవో వెంకటేశ్వర్ రావుకు భూపాలపట్నం సర్పంచ్ తొలేం స్వప్న, ఉప సర్పంచ్ నిట్టా శిరీష, తోగ్గూడెం ఉపసర్పంచ్ అచ్చ నవీన్ శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ అందరూ పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు.

గ్రామపంచాయతీ పరిధిలో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అభివృద్ధి విషయంలో వెనకాడేది లేదని అంటూ తెలిపారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పినపాక మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎంపీవోగా బాధ్యతలను నూరు శాతం సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ ప్రజల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఉత్తమ అధికారిని తిరిగి ఇదే మండలానికి ఎంపీడీవో గా నియమించటంచాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోచిట్టిమల్లప్రసాద్,రాజమళ్ళసాయికుమార్, సల్లా మోహన్, నక్క సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram